


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 04 సెప్టెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08





# బ్లాక్ దందా!

## జిల్లాలో ఎరువుల కృత్రిమ కొరత?

- మార్కెట్ స్ట్రాటజీతో సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- అధిక ధరలకు విక్రయం.. బస్తాపై రూ.150 అదనపు వసూళ్లు
- అవసరం లేకున్నా ఆందోళనతో ఎరువులు కొనుగోళ్ళు చేస్తున్న రైతులు
- ఇప్పటికే 40,390 మెట్రిక్ టన్నుల పంపిణీ
- అందుబాటులో మరో 28,862 మెట్రిక్ టన్నులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లా రైతాంగాన్ని ఎరువుల కొరత పట్టిపీడిస్తోంది. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందడం లేదు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌మార్కెట్ దందాకు తెరలేపారు. అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతులను అందినకాడికి దోచుకుంటున్నారు. 20 శాతం ఖరీఫ్ పంటలు కూడా సాగుకాలేదని అప్పుడే ఎరువుల కొరత ఏర్పడిందని ప్రజాప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు. అయితే, అవసరం మేరకు జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రకటించినా రైతుల్లో ఆందోళన వీడటం లేదు. 28,862 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తోంది. అవసరమైన ప్రాంతాల్లోని ఆర్‌ఎస్‌కేల్లో అందుబాటులో ఉంచింది. అయినా.. జిల్లాలో ఎరువుల కొరత మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు టాస్క్‌ఫోర్సు ఎరువుల దుకాణాలపై ముమ్మర దాడులు నిర్వహిస్తోంది. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు మూకుమ్మడిగా ఈ దాడులు చేస్తున్నారు.

2 లో

## ఐకాన్ విల్లాస్‌లో అంతులేని అక్రమాలు

వార్త 9వ పేజీలో

## జగన్ కుటుంబ సభ్యుల వల్లే.. రైతులకు దక్కని గిట్టుబాటు ధర

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



2లో

# అధైర్యపడవద్దు... మీ వెంట నేనున్నా

నాయకులకు కార్యకర్తలకు భరోసా నింపిన వైయస్ జగన్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకులతో, కార్యకర్తలతో, ప్రజలతో బిజీబిజీగా గడుపుతూ ఎవరు అధైర్య పడవద్దు మీ వెంట నేనున్నాను అంటూ నాయకులకు కార్యకర్తలకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎం.పీ.అవినాష్ రెడ్డిలు భరోసానింపారు. మొదటి రోజు పులివెందుల చేరుకుని నాయకులతో కార్యకర్తలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. రెండవ రోజు వేంపల్లిలోని ఇడుపులపాయ లో దివంగత ముఖ్యమంత్రి .. వార్త 2వ పేజీలో

# పీజీఆర్ఎస్ పై.... నిర్లక్ష్యం తగదు!



అధికారులు అంకిత భావంతో పనిచేయండి

భాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో విధులు నిర్వర్తించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

.. వార్త 2వ పేజీలో

# రైతు సమస్యలపై నిరంతర పోరాటం

కూటమి ప్రభుత్వాన్ని ఎండగడతాం

వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** రైతాంగ సమస్యలపై ప్రత్యక్ష పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తూ ఉంటుందని వైకాపా జిల్లా అధ్యక్షుడు పి, రవీంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు, బుధవారం కడప నగరం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఉల్లి రైతులను ఆదుకోవాలని డిమాండ్‌తో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి లోకేష్ అనేక దఫాలుగా కడప జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా ప్రజలకు లేనిపోని ఆశలు కల్పిస్తూ ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు, మాజీ ఉపముఖ్యమంత్రి వార్త 2వ పేజీలో

## ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో పలు అభివృద్ధి పనులు

7లో

# రైతు సమస్యలపై నిరంతర పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అంజాద్ భాష మాట్లాడుతూ అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 2023లో ప్రారంభం చేసిన పరిశ్రమలను తిరిగి లోకేష్ ప్రారంభించడం హాస్యాస్పదంగా ఉందన్నారు, జిల్లాలో గతంలో తెలుగుదేశం పార్టీ జరిపిన మహానాడు వేదికగా జిల్లాకు అనేక హామీలు గుప్పించారని ఇప్పటి వరకు అవి అమలు చేసిన దాఖలాలు ఎక్కడ కనిపియ్యలేదని దుయ్యబట్టారు, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు కుచ్చుటోపి పెట్టి అన్ని అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లాలో ఇప్పటివరకు రైతాంగానికి చేసిన మేలంటూ ఎక్కడ లేదని వాటి మీద పోరాటం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నడుంబిగించిందని తెలిపారు, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్బుగా ఏర్పాటు చేశారన్నారు, జగన్ శంకుస్థాపన చేసి 90% నిర్మాణం పూర్తయిన పరిశ్రమలను జిల్లా ప్రజలను మభ్య పెట్టేందుకు లోకేష్ ఇప్పుడు వచ్చి పూజ చేసి టెంకాయ కొడుతున్నారన్నారు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ మనబడి నాడు నేడు పేరుతో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత వైయస్ జగన్‌దేనని అన్నారు, జిల్లాలో రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు, రైతులను సీఎం చంద్రబాబు గాలికి వదిలేసారని ప్రస్తుతం ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని విమర్శించారు, మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో క్వింటా ఉల్లికి 4000 నుంచి 12 వేల ధర ఉంటే ఇప్పుడు కేవలం 600 రూపాయలు నుంచి 800 రూపాయలు మాత్రమే పలుకుతుందన్నారు, జిల్లాలో మైదుకూరు నియోజకవర్గం అంతా రైతులు ఉల్లి పంట మీద ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం రైతుల నుంచి ఉల్లి పంటను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు, కమిషన్ రూపంలో రైతులను దళారులు దోచుకుంటున్నారని తెలిపారు, వైకాపా ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన ఉచిత పంటల బీమాను కూటమి ప్రభుత్వం పూర్తిగా ఎగ్గొట్టిందని విమర్శించారు,

## జగన్ కుటుంబ సభ్యుల వల్లే రైతులకు దక్కని గిట్టుబాటు ధర

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల వల్లే పులివెందులలో రైతులు పండించిన చీని, అరటి పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఈ సందర్భంగా వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని పులివెందులలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణ లను తీవ్రంగా ఖండించారు. పులివెందులలో జగన్మో హన్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యాపారస్తులను బెదిరించి వారి దగ్గర నుంచి మామూలు వసూలు చేయడం వల్లే రైతులు పండించిన చీనీ అరటి పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. పైగా అక్కడ వ్యాపారస్తులు అవలంబిస్తున్న సూట్ విధానం వల్ల కూడా రైతులు నష్టపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టన్ను చీనీ ధర 47,500 పలుకగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టన్నుకు 48,500 ధర పలికిందన్నారు. ఇన్ని సంవత్సరాలుగా పులివెందులలో సూట్ విధానాన్ని అరికట్టి రైతులకు మేలు ఎందుకు చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. దళారులనుంచి రైతులను ఎందుకు కాపాడలేకపోయారని నిలదీశారు. ఉల్లికి కూడా కనీస మద్దతు ధర ను క్వింటాల్ కు 1200 రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశం ఇచ్చారన్నారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, ఎటువంటి కొడతలేదని, ఎక్కడా అధిక ధరలకు బ్లాక్ మార్కెట్ లో విక్రయించడం లేదని పేర్కొన్నారు. 2024వ సంవత్సరం ఖరీఫ్ లో 19వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 18 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేశామన్నారు. ఈ సంవత్సరం 20వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనాకు రాగా ఇప్పటివరకు 12,350 మెట్రిక్ టన్నులను సరఫరా చేసామని మరో కొద్ది రోజుల్లో జిల్లాకు 8వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి యూరియా అడిగిన రెండు మూడు రోజుల లోనే రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. జగన్ మోహన్ రెడ్డి రైతుల సమస్యలు, శాంతిభద్రతల సమస్యలపై రోడ్లమీదకు వచ్చి మాట్లాడకుండా అసెంబ్లీ సమావేశాలకు హాజరై అక్కడ సమస్యలను లేవనెత్తాలని ఆయన సూచించారు. ఈనెల 18 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరై పులివెందుల ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తాలని ఆయన సూచించారు. కడప పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ దందా!

(మొదటి పేజీ తరువాయి)

జూన్ మొదటి నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటల సాగు ఆలస్యంగా ప్రారంభమైంది. 1,88,520 ఎకరాలలో సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగు కావాల్సిఉంది. ఇందులో బద్వేల్ నియోజక వర్గంలో 19,545 ఎకరాలు, జమ్మలమడుగులో 36,202 ఎకరాలు, కడప నియోజక వర్గంలో 2,161 ఎకరాలు, కమలాపురంలో 27,410 ఎకరాలు, మైదుకూరులో 41,829 ఎకరాలు, ప్రొద్దుటూరు నియోజక వర్గంలో 13,412 ఎకరాలు, పులివెందుల నియోజక వర్గంలో 44,705 ఎకరాలు, అదేవిధంగా రాజంపేట నియోజక వర్గంలోని ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో 3,251 ఎకరాలు సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. అయితే వర్షాభావం కారణంగా నేటికి 20 శాతానికి మించి సాగు కాలేదని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే సీజన్ ప్రారంభం కాగానే ప్రభుత్వం జీలుగ, జనుము వంటి పచ్చిరొట్టె ఎరువులతో పాటు సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేసింది. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ వంటి ఎరువులను కూడా సకాలంలోనే తెప్పించి ఆర్ఎస్‌కేల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో గత ఖరీఫ్, రబీ సీజన్లలో వినియోగాన్ని బట్టి యూరియా 20,538 మెట్రిక్ టన్నులలో అవసరమని నిర్ధారించిన అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అదేవిధంగా డీఏపీ 9,862 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 32,704 మెట్రిక్‌టన్నులు, ఎంఓపి 2,791 మెట్రిక్‌టన్నులు, ఎస్ఎస్‌పి 3,758 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం ఐదు రకాల ఎరువులు 69,653 మెట్రిక్ టన్నులను సరఫరా చేయాలని అధికారులు కోరారు. ఇందులో మొదటి విడతగా జిల్లాకు 40,390 మెట్రిక్ టన్నులను ప్రభుత్వం కేటాయించింది. వీటిని జూలై నాటికి రైతులకు, ప్రైవేటు ఏజన్సీలకు అధికారులు పంపిణీ చేశారు. ఇందులో యూరియా 12,025 మెట్రిక్ టన్నులు, డీఏపీ 4,860 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 20,195 మెట్రిక్ టన్నులు, ఎంఓపీ 1620 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పి 1690 మెట్రిక్ టన్నులను అందజేశారు. అయితే జూలై మాసంలో కూడా పెద్దగా వర్షాలు కురవకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేదు. కేవలం బోర్లు, బావులు, కాల్వల కింద మాత్రమే పంటలు సాగు చేశారు. దీంతో ఆగస్టు మొదటి వారం వరకు ఎరువుల కొనుగోలుపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. అయితే ఆగస్టు రెండో వారం నుంచి వర్షాలు కురవడం, కేసీ కెనాల్‌కు నీరు రావడంతో రైతులు పంటు సాగు చేసుకునేందుకు రంగంలోకి దిగారు. దీన్ని అవకాశంగా చేసుకుని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రైతుల్లో అపోహలు రేకెత్తిస్తూ అవసరం ఉన్నా.. లేకున్నా ఎరువులను కొనుగోలు చేయిస్తున్నారు. తరువాత యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు దొరకవని ప్రచారం చేస్తున్నారు. తమ వద్ద ఉన్న స్టాక్‌ను గోడౌన్‌లలో దాచి కొద్దిపాటి స్టాక్‌ను విక్రయిస్తూ ఎరువులు అందుబాటులో లేవని డిమాండ్ క్రియేట్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఉదాహరణకు యూరియా బస్తా రూ.266.50పైసలకు విక్రయించాల్సి ఉండగా రూ.100 నుంచి రూ.150 పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల్లో ఎక్కడా ధరలు, స్టాక్ బోర్డులు కనిపించవు. అయితే రైతు సేవా కేంద్రాలకు కేటాయించిన ఎరువులు కూడా అందుబాటులో లేకపోవడంతో రైతులు సులువుగా వ్యాపారుల వలలో పడుతున్నారు.

**అవసరమైన మేర నిల్వలు..**

జిల్లాలో యూరియా, డీఏపీ వంటి ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, వ్యవసాయ శాఖ జేడీ చంద్రా నాయక్‌లు ఇప్పటికే ప్రకటించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అధికారుల నివేదికల ప్రకారం 7,249 మెట్రిక్ టన్నులలో యూరియా, 1960 మెట్రిక్ టన్నుల డీఏపీ, 13,726 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 3459 మెట్రిక్ టన్నుల ఎంఓపీ, 2466 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు నిల్వలున్నట్లు తెలుస్తోంది. మొత్తం 28,862 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఇవే కాకుండా అవసరమైతే మరికొంత స్టాక్ తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. కానీ రైతుల్లో మాత్రం ఆందోళన వీడటం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఎరువులు కొని నిల్వ చేసుకొంటున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి ఎరువులు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీన్ని అవకాశంగా చేసుకుని వ్యాపారులు తమ వ్యాపార స్ట్రాటజీతో కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఎరువుల దుకాణాలపై విస్తృత దాడులు నిర్వహిస్తోంది. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఈ దాడులు నిర్వహిస్తున్నారు. రికార్డుల నిర్వహణ, ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ నిజమైన రైతులకే అమ్మకాలు సాగిస్తున్నారా అని ఆరా తీస్తున్నారు.

# పీజీఆర్ఎస్ పై నిర్లక్ష్యం తగదు!

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** అర్జీదారులు, ఫిర్యాదుదారుల పట్ల భాధ్యతా యుతంగా, సహనంతో,సానుకూల దృక్పథంలో స్పందించ గలిగినపుడే ప్రజల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించగలరని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతా యుతంగా వారి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చిన ఫిర్యాదుల పెండెన్సీపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసి వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మలతో కలిసి.. ఆయా డివిజన్ల ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబందిత శాఖల జిల్లా అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోందన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవలు, రెవెన్యూ అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని.. వచ్చిన ఫిర్యాదులకు సరైన పరిష్కార నివేదికలు కూడా అందడం లేదన్నారు. సంబందిత మండల తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల పట్ల విచారణ జరగాలన్నారు. పరిష్కార నివేదిక అందివ్వడంలో పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు సరైన,సూటి సమాధానం ఇవ్వాల న్నారు. తద్వారా అర్జీ దారునికి సంతృప్తి స్థాయిలో పరిష్కారం అందే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ఈ విషయం లో జిల్లా శాఖాధిపతులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలనన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారి వారి కార్యాలయ వ్యవస్థను అందుకు అనుగుణంగా సిద్ధం చేసుకుని నిర్ణీత గడువు లోపల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సత్ఫలితాలు లభిస్తుందన్నారు. అనంతరం.. ఆయా శాఖల వారీగా ఫిర్యాదుల పెండింగ్ పై సమీక్షించి.. పూర్ పర్ఫార్మెన్స్ రికార్డు నమోదైన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖలల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదుకు వచ్చే నెలలోపు “0” స్తాయిలోకి వచ్చేలా... పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే..శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయి అధికారులతో ప్రతివారం, జిల్లా స్థాయిలో 15 రోజులకు ఒకసారి పెండెన్సీని పూరించేందుకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

**వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జేసీ అదితి సింగ్**

జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధి నిర్వహణ లో వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి విజిట్ కు వెళ్లేముందు ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని, అవసరమనుకున్న చోట ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలని తద్వారా.. మంచి ఫలితాలను అందుకోగలం అన్నారు.

జిల్లా యొక్క జిఎస్ డిపి ప్రమాణాలను పెంచే విధంగా అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల పరంగా ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను.. నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం.. పబ్లిక్ గ్రీవిన్స్ రీ అడ్రసల్ సిస్టమ్ లో భాగంగా శాఖల వారీగా చేపట్టవాల్సిన కార్యక్రమాల ప్రణాళికలు, కర్తవ్యాల గురించి.. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జేసీ క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ల ఆర్ డి ఓ లు, తహసీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# అధైర్పడవద్దు మీ వెంట నేనున్నా

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాటు వద్ద నివాళులర్పించారు. అక్కడనుండి తిరుగు ప్రయాణంలో తాళ్లపల్లె వద్ద రైతులతో ఆయన మాట్లాడారు. అక్కడనుండి నల్లపురెడ్డి పల్లె చేరుకొని రోడ్డు మార్గాన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నల్లగొండ వారిపల్లె చేరుకునే అక్కడ గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడారు. అనంతరం అంబక పల్లె గ్రామం చేరుకుని గంగమ్మ కుంట జల హారతి కార్యక్రమంలో పాల్గొని జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అక్కడ నుండి పులివెందుల చేరుకొని ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. నాయకులు ప్రజలు ఆయన దృష్టికి పలు సమాచారము తీసుకువెళ్లారు. కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడకండి మంచి రోజులు వస్తాయి కాలమే సమాధానం చెబుతుందని వారికి తెలిపారు. బుధవారం కార్యాలయానికి చేరుకున్ననాయకులతో ఆయన అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. ఆయన నివాసం నుండి భాకరా పురం లోని హెలిపాడ్ కు 7 గంటల 20 నిమిషాలకు చేరుకొని అక్కడినుండి బెంగళూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎల్ఐసిని బలోపేతం చేయడం దేశాన్ని బలోపేతం చేయడమే

ఎస్.డి.ఎం. జికెఆర్వి రవికుమార్




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి ని బలోపేతం చేయడం దేశాన్ని బలోపేతం చేయడమే అని ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి.రవికుమార్ అన్నారు. కడపలో బీమా వారోత్సవాల సందర్భంగా భారీ ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బీమా రక్షణ కల్పిస్తూ దేశంలో 27 కోట్ల మందికి వ్యక్తిగత పాలసీల ద్వారా సేవలందిస్తున్నదని అన్నారు. ఎల్ ఐ సి దేశ ఆర్థిక వ్యవస్థలో దాదాపు 51 లక్షల కోట్ల రూపాయలు పైబడి పెట్టుబడులుగా పెట్టిందని అన్నారు. ఎల్. ఐ. సి సంస్థ కోసం పని చేసే 14.86 లక్షల ఎజెంట్‌లలో 49% పైబడి గ్రామీణ ప్రాంతాలనుంచే వచ్చారని అన్నారు. మహిళా ఏజెంట్ల సంఖ్య మూడు లక్షలు పైగా ఉంటే తాజాగా బీమా సఖి పేరుతో 2 లక్షలకు పైగా మహిళా ఎజెంట్ లను ఎల్ఐసి నియమించిందని అన్నారు. తొలుత ఎల్ఐసి జెండా ఊపి అయిన ర్యాలీ ప్రారంభించారు. కడప నాగరాజుపేట ఎల్ఐసి కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ జియోన్, ఉమెన్స్ కాలేజ్, పాత బస్టాండ్, సెవెన్ రోడ్స్, క్రిస్టియన్ లేన్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా సాగి మళ్లీ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్రావు, మేనేజర్లు సత్య ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, రామకృష్ణ, సాల్మన్ రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనాథ్ రెడ్డి, రమణయ్య, హరిప్రియ, సంఘాల నాయకులు నిత్యానంద రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కిరణ్, రఘునాథ రెడ్డి, అవధానం శ్రీనివాస్, సుధీకర్, రామాంజనేయులు, రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి ఉన్నతాధికారులు గైహాజరు

## మండిపడ్డ ప్రజాప్రతినిధులు - అడిగిన సమాధానాలకు వివరణ ఇచ్చేందుకు సమావేశానికి రాని అధికారులు

## 15 రోజులు ముందు తెలిపిన సమావేశానికి రాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీడీవో మైథిలి






**బద్వేల్ (కాశినాయన) మేజర్‌న్యూస్:** కాశినాయన మండలం నరసాపురం శ్రీ శక్తి భవన్ లో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఉన్నతాధికారులు గైహాజరు కావడంతో మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. ఈ సమావేశానికి మొత్తం 22 మంది మండలాధికారులు పాల్గొనవలసి ఉండగా అధికారులకు బదులు కింది సాయి విధులు నిర్వహించే వీఆర్వోలను, వర్క్ ఇన్‌స్పెక్టర్లను, ఆఫీస్ అటెండర్లు మండల సమావేశానికి హాజరు కావడంతో మీ అధికారులు ఎక్కడని ఎంపీడీవో మైథిలి ప్రశ్నించగా మాసారు ఆదేశాల మేరకు సమావేశానికి హాజరయ్యామని ఎంపీడీవోకు మైథిలికి తెలపడంతో ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి జరగబోయే సమావేశాలకు ఖచ్చితముగా మండల అధికారులే సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని అధికారి బదులు కింద సిబ్బంది సమావేశంలో పాల్గొంటే మండల సర్వసభ్య సమావేశానికి అనుమతించబడదని ఆమె హెచ్చరించారు. తరువాత ఉన్న అధికారులతో సమావేశం ప్రారంభం అయిన వెంటనే రెవిన్యూ అధికారులను పిలవగా వారు హాజరు కాలేదు. తర్వాత ఇరిగేషన్ ఏఐని పిలవగా ఆయన హాజరు కాలేదు. తర్వాత ఆర్టికల్చర్ అధికారిని పిలవగా ఆయన హాజరు కాలేదు. ఆర్ అండ్ బి ఏఈ పిలవగా వారు కూడా హాజరు కాలేదు. ఆర్ బ్ల్యూఎస్ ఏఈ పిలవగా వారు కూడా హాజరు కాలేదు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారిని పిలవగా వారు కూడా హాజరు కాలేదు పోలీస్ శాఖ వారు కూడా కానిస్టేబుల్ మాత్రమే హాజరయ్యాడు ఇలా అన్ని శాఖల వారు హాజరుకాకుండా మండల సర్వసభ్య సమావేశం ఎందుకని సర్పంచులు ఎంపీటీసీలు ప్రశ్నించారు మాకు ఏమన్నా పని లేకుండా ఇక్కడికి వస్తున్నావా అని గంగనపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ బాల గురయ్యా ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక విలేకరి అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా సమాధానం దాటవేశారు. కత్తెరగండ్ల పంచాయతీ చెన్నవరం గ్రామంలో గ్రామ కంఠం భూమి సర్వేనెంబర్ 1601, 1617 పైకి నాలు ఎకరాల 19 సెంట్లు విస్తీర్ణం కలదు కానీ దానిలో ఒక ఎకరం స్థలం దూదేకుల స్మశానం వాటికకు కేటాయించారని దానిని ప్రస్తుతం అగ్రకులాల వారు ఆక్రమించుకున్నారని వారిని తొలగించి స్మశాన వాటికను ప్రజలకు ఇప్పించాలని ఎంపీడీవోను అడగగా అది రెవెన్యూ వ్యవస్థకు సంబంధించినది దానిని ఎవరు ఆక్రమించకుండా వెంటనే నోటీస్ బోర్డు వేయాలని వీఆర్వోకు ఆదేశాలు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి సమస్య కాశినాయన మండలంలో పేరుకుపోయి పరిష్కరించలేకపోతున్నారు. మండల సర్వసభ్య సమావేశం మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమైన విషయమని ఎంపీడీవో మైథిలి ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 రోజుల ముందు అన్ని శాఖల అధికారులకు శాఖ సమాచారం ఇవ్వమని అడిగితే ఏ ఒక్కరు కూడా సమాచారం ఇవ్వలేదు అంతేకాకుండా ఈరోజు మీటింగ్‌కు రాకుండా ఉండడం ఇంకా కోసమేరవు. ఈ సమావేశంలో కొంతమంది అధికారులు చెప్పే సమాధానం సరిలేక ప్రజాప్రతినిధులు కొంతమంది మధ్యలోనే వెళ్లిపోయారు. వచ్చిన అధికారులు అయినా సమావేశం పూర్తి అయ్యేంతవరకు ఉండలేక మధ్యన వెళ్ళిపోయారు. దీనికి ఎంపీడీవో ఏమీ చేయలేని పరిస్థితి అక్కడ ఏర్పడింది. దీనిపైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటే తప్ప ఇక్కడ మండల సమావేశం సరిగా జరగదు సమస్యలు పరిష్కారం కావని సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నల్లేరు పోలమ్మ, జెడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆచారి , డివిజనల్ సర్వేర్ పుల్లయ్య, మండల మెడికల్ ఆఫీసర్ పుష్ప, విద్యాశాఖ అధికారి నిర్మల, పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య, డిప్యూటీ ఎంపీడీవో ముజఫర్ రహీం, అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ, విద్యుత్ ఏఈ సుబ్బరాయుడు , అగ్రికల్చర్ ఏవో చంద్రమోహన్, వెలుగు ఏపిఎం అనంతయ్య, ఉపాధి హామీ ఏపీవో జయరాం, ఉపాధి ఇంజనీరింగ్ అసిస్టెంట్ గంగాధర్, ఇటుకలపాడు వెటర్నరీ డాక్టర్ అశోక్ కుమార్, నరసాపురం సర్పంచ్ ఖాజావలి, వడ్డేమాన్ సర్పంచ్ విజయరావు, గొంటు వారిపల్లె సర్పంచ్ పిచ్చిరెడ్డి, ఉప్పులూరు సర్పంచ్ రాజా నారాయణరెడ్డి, మండల హెల్త్ ఇన్స్పెక్టర్ బాలయ్య , హౌసింగ్ ఏఈ జ్యోతి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, నర్సాపురం ఎంపీటీసీ గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# కోమన్నూతల బస్సు పరిమితి 45 సీట్ల ప్రయాణిస్తున్నది 160 మంది

## ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి.. మొద్దునిద్రలో ఆర్టీసి అధికారులు..




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నూతల టు పులివెందుల చెందిన బస్సు రద్దీ ఉదయం 7 గంటల 20 నిమిషాలకు కోమన్నుతల నుండి పులివెందులకు ప్రయాణం నరకప్రాయంగా మారింది.45 సీట్లు ఉన్న బస్సులో 160 మంది ప్రయాణిస్తున్నారు. సాయంత్రం 5.30 నిమిషాలకు పులివెందుల నుండి కోమన్నూతల బస్సులో కూడా ఇదే పరిస్థితి. ప్రస్తుతము శ్రీ శక్తి పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పథకం ద్వారా మహిళలు పెద్ద ఎత్తున ప్రయాణిస్తున్న సందర్భంగా పురుషులు విద్యార్థులు టాప్ పైకి ఎక్కి కూర్చోవడం జరుగుతుంది.ఈ రద్దీకి తగిన బస్సు సౌకర్యం లేదు. ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లల కోసం ప్రత్యేక బస్సులు ఉండేవి. ఇప్పుడు ఆ బస్సు సౌకర్యం కూడా లేదు. అలాగే ఉదయం 9:00 గంటలకు ఉండే బస్సు సౌకర్యం కూడా తీసివేయడం 9 :00 గంటల టైంలో ఉండే బస్సు సౌకర్యం స్కూలు టీచర్లకు కానీ సచివాలయ సిబ్బందికి కానీ ప్రయాణికులకు గాని ఎంతో సౌకర్యంగా ఉండేది.ఈ టైంలో అలాగే లోపట్నూతల మీదుగా కోమన్నూతలకు బస్సు సౌకర్యం ఉండేది. ఆ బస్సు సౌకర్యం రద్దు చేనారు. ఆ రద్దీకి అనుగుణంగా రద్దు చేసిన బస్సులను పున రుద్దరించాలని పులివెందుల ఆర్టీసీ అధికారులను ఈ రూటు గ్రామ ప్రజలు కోరుచున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం సాయంత్రం వేళలో మరియు 9:00 సమయంలో పులివెందుల టు కోమన్నోతల, బస్సులో కొను కల్పించాలని ఆ రోడ్డు గ్రామ ప్రజలు విన్నపిస్తున్నారు.

# పొదిలి చిన్న మహబూబ్ బాషకు ఘన నివాళి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని సాయిబాబా గుడివీధిలో నివాసముంటున్న పొదిలి చిన్న మహబూబ్ బాష(66) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డిలు వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ ఇషాక్, జిల్లా, నియోజకవర్గ అనుబంధం విభాగాల నాయకులు రాజీవ్ భాష, రాళ్లపల్లి నరసింహులు, రాజారెడ్డి, పొదిలి మస్తాన్, పార్టీ నాయకులు షేక్ మస్తాన్, రామకృష్ణ, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన విశ్వనాథ్ రెడ్డి.**

పోరుమామిళ్ల పట్టణంలోని 13వ వార్డు సాయిబాబా గుడికి చెందిన పొదిలి చిన్న మహబూబ్ బాషా బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా షరీఫ్ దాదా పీర్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద వ్యక్తులపై కేసు నమోదు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మద్దంవారివారిపల్లె, మహానందిపల్లెలో సోమవారం పట్టప గలు ఇంటిలో ఎవరు లేని సమయము చూచి తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడేందుకు ప్రయత్నించిన అయిదుగురు మహి ళలు, ఒక యువకుడిని స్థానికుల సమాచారంతో హెడ్కానిస్టేబుల్ నాగార్జున, ఎస్బీ కానిస్టేబుల్ రిజ్వాన్ అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ నిమిత్తం పోరుమామిళ్ల పోలీసు స్టేషన్కు తరలించారు. సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు ముద్దంవారిపల్లె గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి దొంగతనానికి పాల్పడిన వారిని గురించి తెలుసుకున్నారు పూర్తి వివరాలు తెలుసుకొని బుధవారం ఐదు మందిపై అనుమానస్పద వ్యక్తులుగా గుర్తించికలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతికేసు నమోదు చేశారు స్థానిక డిప్యూటీ తాసిల్దారు మోహన్ రాజు వద్ద బైండోవరచేయించడం జరిగింది

**ప్రకటన**

తిరుమల హాస్పిటల్స్, కడప నందు 2020 సంవత్సరానికి సంబంధించిన కేస్ షీట్లు డిస్కార్డ్ చేయబడినవి. ఈ సంవత్సరానికి సంబంధించిన ఎలాంటి సమాచారం మా వద్ద లభించదు. వివరాలకు..

**ఎం.తేజ**

పరిపాలనాధికారి (A.O), తిరుమల హాస్పిటల్స్, కడప.
సెల్:86398 10322

# బొజ్జ గణపయ్యను దర్శించుకున్న టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి

**ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు**

**బద్వేల్ పట్టణానికి తల మాణికంగా మారిన నాలుగు రోడ్ల సెంటర్ వినాయక చవితి ఉత్సవాలు - ఉత్సవ కమిటీని అభినందించిన రితీష్ రెడ్డి**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి తలమానికంగా నిర్వహిస్తున్న నాలుగు రోడ్ల కోడలు యందు ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొట్టమొదటిసారిగా ప్రధాన నాలుగు రహదారుల సమీపంలో ఆర్యవైశ్యులు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంతో అదే అంకితభావంతో బద్వేల్ పట్టణంలో వాడ వాడల వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషం అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ కూడా వినాయక స్వామి ఆశీర్వాదాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. బుధవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధి నాలుగు రోడ్ల కూడలలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకునేందుకు వచ్చిన టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రసాద్ వడ్లపూడి నాగభూషణం వారిని వారి సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కే వి సుబ్బారావు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారికి అపూర్వ స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో వేద పండితుల మంత్రో చ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని స్వామివారి సన్నిధిలో పట్టు శాలవలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మన్యం సుధాకర్ రెడ్డి, మిత్తికాయల రమణ, నిమ్మకాయల గోపాల్



రెడ్డి,శేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కొప్పర్తి రాదయ్య న్యూ విజయా స్టోర్స్ అధినేత సముద్రాల సురేష్తో పాటు పలువురు దర్శించుకున్నారు వారికి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో,శాలువా పూలమాలలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక గోడ పత్రాల ఆవిష్కరణ



**కడప టౌన్, మేజర్ న్యూస్:** జనవిజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలోజిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, అధ్యక్షులు సమీర్ భాష, కోశాధికారి రాజశేఖర్ రాహుల్, సరస్వతి, వెంకటరమణ రాజు నగర కార్యదర్శి నరసింహ రెడ్డి, గౌరవ సలహాదారు పిల్లా కుమార్ స్వామి రెడ్డి, మల్లెల భాస్కర్ లు గోడపత్రికను ఆవిష్కరించారు . జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు విజయనగరం జిల్లాలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 13 14 తేదీల్లో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సభలకు మేధావులు, విద్యార్థులు, మహిళలు, సాహిత్యకారులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.సమాజంలో అనేక మూఢనమ్మకాలు శాస్త్రీయ విధానాలు ఇప్పటికీ నెలకొన్న పరిస్థితుల్లో ఈ మహాసభలు జరుగుతున్నాయని వాటిని పారద్రోలడానికి కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ భావాలను పెంపొందించి దేశాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

## పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీ జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా బుధవారం సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు ముందుగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు, పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు, సాధ్యమైనంతవరకు రాజి ప్రయత్నంలో పోయేందుకు ముందుగానే పోలీసులు వారి మధ్య సయోధ్య కుదిరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాజంపేట అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ హెగ్డే, కడప సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ వెంకటేశ్వర్లు, రాయచోటి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎంఆర్ కృష్ణమోహన్, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి రాజేంద్రప్రసాద్, ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి.భావన, కడప కోర్టు మానిటరింగ్ సెల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళా ఆర్థికాభివృద్ధే చంద్రన్న లక్ష్యం

**స్త్రీశక్తి విజయోత్సవ సభలో పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



**కడప, మేజర్‌న్యూస్ :** మహిళా ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. కడప నగరంలోని అక్కాయపల్లి లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ లో భాగంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, సాధికారత కోసం ప్రారంభించిన స్త్రీశక్తి పథకం కడపలో విజయవంతంగా అమలవుతుండటం గర్వకారణమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం వలన కుటుంబ ఆర్థిక భారం తగ్గిందని, ఇది నిజమైన స్త్రీ సాధికారతకు నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పందిరి భూమి పూజ

**ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు**





పందిరి పూజ కార్యక్రమంలో ప్రెసిడెంట్, కమిటీ మెంబర్స్

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని వెలిసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరగబోవు దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారము శ్రీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి సుబ్బారావు. కార్యదర్శి ఉపాధ్యక్షుడు జూటూరు నాగరాజా యాదాలకృష్ణమూర్తి, దరిశ సుబ్బరాజా ట్రెజరర్, భూపాలం నాగరాజ, కొప్పరపు శ్రీనివాసులు, చందన్ వాటర్ సుభాష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ గోవిందస్వామి, వర్తక సంఘం కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పందిరి భూమి పూజ కార్యక్ర మాన్ని వేద పండితుల పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఉత్సవాల్లో భాగంగా దాదాపుగా వెయ్యి అడుగుల గుడియాతం పందిరి నిర్వహనలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సంద ర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్తక సంఘం నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మొట్టమొదటిసారిగా అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు అమ్మవారి ఉత్సవాలను ప్రొద్దుటూరు తరహాలో నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యుల సహకారముతో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం దసరా ఉత్సవాల పందిరి పూజ కార్యక్రమము నిర్వహించి వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అభివృద్ధి కమిటీ సమావేశాలకు నన్ను పిలవరా...!

## అట్లూరు ఎంపీపీ రమాదేవి

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని గ్రామాల వారిగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో వెంగమునిరెడ్డిలు పేర్కొన్నారు బుధవారం అట్లూరు స్థానిక స్త్రీ శక్తి భవనంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షురాలు ఎంపీపీ రమాదేవి సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలలకు ఒకసారి జరిగే అభివృద్ధి కమిటీ సమావేశాలకు ఎంపీపీ అయిన నన్ను కమిటీ సభ్యురాలు ఎందుకు పిలవలేదని అలాంటప్పుడు నేను ఎలా సంతకాలు పెట్టాలని వైద్య అధికారిని అమీదా బేగంను ప్రశ్నించారు. అనంతరంఎంపీడీవో వెంగ మునిరెడ్డి జోక్యంచేసుకొని ఇకమీదట అలా జరగకుండా చూడాలని అధికారులందరికీ తెలియజేశారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని గ్రామాలుఅభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ఏదైనా సమస్యలు ఉంటే సమావేశం దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం అధికారులు శాఖల వారీగా సమావేశంలో అజెండాలపై చర్చించారు. వ్యవసాయ శాఖ తరపున ఏవో రామకృష్ణయ్య. మాట్లాడు




తూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకుపంట నష్టం జరిగినప్పుడు రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ తప్పక చేయించుకోవాలని అలా చేయించుకోవడం ద్వారా రైతులకు నష్టపరిహారం అందుతుందని ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు చిన్న, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, కో ఆప్షన్ సభ్యులు మాబు, సర్పంచులు ఆర్వి సుబ్బారెడ్డి, రమణ, సుబ్బయ్య, సిహెచ్ఓ మురళీకృష్ణ ,ఏపీవో జై చంద్ర, ఏపీఎం సురేష్, హౌసింగ్ శ్రీనివాసులు పిఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఏఈలు కమలకూరు పశు వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు

## దీని ఇస్తిమాకు సదుపాయాలు కల్పించాలి

### శ్రీనివాస్ రెడ్డికి ముస్లిం పెద్దల వినతి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో జనవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా జరగ బోయే దీని ఇస్తిమా కార్యక్రమానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిని ద్వారకా నగర్ లో వారి నివాసంలో కలిసి ముస్లిం పెద్దలు బుధవారం వినతి ద్వారా కోరారు. 5 లక్షల మంది ముస్లిం సోదరులు పాల్గొనే భారీ ఇస్తె మా కోసం ప్రత్యేక స్థలం కేటాయించి, నీటి సరఫరా, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, శానిటేషన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ముస్లిం పెద్దలు వారికి విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముస్లిం పెద్దల సూచించిన సమస్యలపై తక్షణం చర్యలు చేయబడతామని వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసి స్థల ఎంపికపై చర్చించి, అన్ని సదుపాయాలు సమకూర్చే అందుకు చర్యలు తీసుకుంటావని చెప్పారు.

## భాగవత సమాజ సభ్యురాలికి సత్కారం



**లింగాల మేజర్‌న్యూస్ :** అనంతపురం నగరం లోని సిండికేట్ నగర్ భాగవత సమాజ సభ్యురాలు గత రెండు సంవత్సరాలుగా భాగవత సప్తాహ కార్యక్రమాలకు హాజరవుతూ మరోవైపు ఉపాధ్యాయ ఉద్యోగం కోసం పోటీపడి పరీక్షలో ఉత్తీర్ణురాలై ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించి నందుకు వైఎస్ఆర్ కడప జిల్లా లింగాల మండలం వెలిదండ్ల దేవర కోనలో బుదవారం చిరు సత్కారం చేశారు. ఇటీవల విడుదలైన డీఎస్సీ టీచర్ పలితాల లో విజయం సాధించిన అరుణ కుమారికి హరిహర భాగవత భక్త సమాజము ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అరుణకుమారి భాగవతం పఠనం చేస్తూ టీచర్ పోస్ట్ సాధించడం పట్ల భాగ వతులు హర్షం వ్యక్తం చేశారు. హరిహర క్షేత్రం భాగవత భక్త సమాజం అధ్యక్షులు వెన్నపూస నారాయణ రెడ్డి అరుణకుమారికి గోరఖ్పూర్ గీత ప్రెస్ వారి భాగవతం పుస్తకములు, భగవద్గీత బహుమానంగా అందజేశారు. వీటి ఆధారంగా టీచరుగా విద్యార్థులకు భగవత్ గీతా శ్లోకాలు భాగవతం మొదలైన ఆధ్యాత్మిక గ్రంథాలు నేర్పించాలని సమాజం వారు కోరారు. ఈ కార్య క్రమం లో సమాజం అధ్యక్షులు నారాయణరెడ్డి అరుణకుమారి భర్త సాంబశివుడు, దత్తరాజమునీంద్ర స్వామి, మీడియా ఇంచార్జ్‌లు రేనాటి నాగేశ్వరరెడ్డి, బాల కృష్ణారెడ్డి, రేగడి కొత్తూరు రామ కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల అర్బన్ సీఐగా సీతారామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ సీఐగా సీతారామిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పులివెందులలో సిఐగా పనిచేస్తున్న చాంద్ బాషా నంద్యాలకు బదిలీ కావడంతో ఆ స్థానంలోకి ఉన్న తాధి కారుల ఆదేశాల మేరకు సీతారామిరెడ్డి పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పులి వెందుల ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి నేను తెలిసిన వ్యక్తిని అని గతంలో కొంతకాలం పులివెందులలో పనిచేయడం జరిగిందని,శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రధమ, ద్వితీయ సెమిష్టర్ యూనివర్సిటీ పరిక్షల్లో అవుట్ స్టాండింగ్ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర హజరై మాట్లాడారు. విధ్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రతి ఏటా తెలుగు అధ్యాపకురాలు డా.నాగలక్ష్మిదేవి తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఆదర్శమన్నారు. ఈ సాంప్రదాయాలను ప్రతి విభాగం చేపడితే విధ్యార్థుల్లో ఉత్సాహం పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు దోహద పడుతుందన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు డా.బాలకొండ గంగాధర్, మాధవరావు, డా.మల్లేశ్వరమ్మ, పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

### పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా పులివెందల వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరుగు తుందని పులివెందుల పురపాలక ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,ప్రతి పేదవాడి గుండెచప్పుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, 280 మంది రక్త దాన శిబిరం లో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతకు, విద్యార్థులకు, ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మండల స్థాయి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, మనం రక్తదానం చేద్దాం ఒక నిండు ప్రాణం కాపాడుదాం అనే స్ఫూర్తితో ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషించదగ్గ విషయమని వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు.

## శ్రీ సత్యసాయి లేజర్ ఇంప్లాంట్స్ నూతన దంత వైద్యశాల ప్రారంభం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణం కడప రోడ్డు లోని కమలమ్మ వీధిలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి బి.డి.ఎస్, యం.డి.ఎస్ నేతృత్వంలో డాఎం వై.మార్త, డాఎం పి.అమృతవేణి లు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ సత్యసాయి లేజర్ ఇంప్లాంట్స్ పేరుతో నూతన దంత వైద్యశాలను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. అనంతరం డా శ్రీధర్ రెడ్డిని రెడ్యం ఘనంగా సన్మా నించారు. మొట్ట మొదటగా లక్ష్మీపేట గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి కి దంత వైద్యం అందించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ కడప నగరంలో ఆధునిక వైద్య నిపుణులైన డాఎం ఆర్. శ్రీధర్ రెడ్డి తన సత్తాను నిరూపించుకొని, ఎందరికో ఆధునిక చికిత్సలు చేసి పేరు సంపాదించారు. అలాంటి ప్రముఖ దంత వైద్యుడు డాఎం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రి దినదినాభివృద్ధి చెంది మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటుందన్న దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ మూలే సుధాకర్ రెడ్డి, కేతవరం నారపురెడ్డి, లెక్కలవారిపల్లె మాజీ సర్పంచ్ శివప్రసాద్ రెడ్డి తదితర స్థానికులు పాల్గొన్నారు.

## వ్య.కా.స. కౌన్సిల్ సమావేశాల జయప్రదంపై విరాళాల సేకరణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప పట్టణంలో ఈనెల 8 ,9 ,10 తేదీలలో కడప నగరంలో జరిగే (ఎ ఐ ఏ డబ్ల్యు యు) జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం కొరకు బద్వేల్ పట్టణంలో బుధవారం విరాళాల సేకరణ (మాస్ క్యాంపెయిన్) ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వ్య.కా.స. జిల్లా నాయకులు కె. శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 8,9,10 తేదీలలో మొట్టమొదటిసారిగా అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు హరిత హోటల్ నందు జరగనున్న నేపథ్యంలో 8వ తేదీ భారీ కార్మిక, కర్షక, రైతు ప్రదర్శన- బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కేరళ ప్రభుత్వ చైర్ పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, పశ్చిమ బెంగాల్ త్రిపుర రాష్ట్రాల మాజీ మంత్రులు హాజరవుతున్నారని, ఈ కౌన్సిల్ సమావేశాలలో ప్రతినిధులుగా కేరళ పశ్చిమబెంగాల్, త్రిపుర, రాజస్థాన్ తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్న తరుణంలో కౌన్సిల్ సమావేశాల జయప్రదం కొరకు పట్టణంలోని వ్యాపారులు ,శ్రామికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు విరివిగా విరాళాలు అందించి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. నేడు దేశంలో 100కి 68 మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారి ప్రధాన వృత్తి వ్యవసాయం మరియు పాడి పరిశ్రమని, వ్యవసాయం లాభదాయకంగా లేదని, పాడి పరిశ్రమ మూతపడిందని పాలక ప్రభుత్వాలు వాటిని ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరిస్తూ రాష్ట్రంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి పాలక ప్రభుత్వాలు అభివృద్ధి పేరిట గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్య,,కా,,స,, పట్టణ నాయకులు ముడియం చిన్ని, పి.సి.కొండయ్య, సి.సుబ్బారాయుడు, జి.సుబ్బా రాయుడు, పి.మోక్షమ్మ, శివ, బాబు, బాలమ్మ, ప్రసాద్, మస్తాన్ బీ,బాలస్వామి, చార్లీ, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటి విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ టాప్ ఎడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీటెక్ ఫైనల్ ఇయర్ అన్ని బ్రాంచుల వారికి సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సి ఎస్ ఈ బ్రాంచ్ నందు 1.బి. వెంకట శ్రావణి 2. డి.శ్రేయ 3. ఆర్. చైతన్య లక్ష్మి 4. కె. ఎం. జాఫర్ 5. ఏ. గురు జోష్ణ, ఈసిఈ నందు 1. ఎన్. శాలిని 2. ఏ. తేజున్నిస 3.సి.మోహన్ కృష్ణ ఈఈఈ నందు 1.సి. ఈశ్వర్ రెడ్డి2.ఎస్. మహమ్మద్ అన్సర్ మొత్తం పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన వారికి మూడు నెలలు శిక్షణ అనంతరం ఏడాదికి మూడు నుండి నాలుగు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఓ సునీల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి మరియు హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## వర్క్ ప్లేస్ స్ట్రాంగ్ వర్క్ ఫోర్స్ పేరుతో ఇంటరాక్టివ్ టాక్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోపవరం వెటర్నరీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సేఫ్ వర్క్ ప్లేస్ స్ట్రాంగ్ వర్క్ ఫోర్స్ అనే థీమ్ పై మహిళా బోధన, బోధనేతర సిబ్బందితో ఇంటరాక్టివ్ టాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోష్ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, ఉద్యోగ స్థలంలో గౌరవం, భద్రత అవసరమని తెలియజేశారు. మహిళా సిబ్బంది చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకుంటూ ,హరాస్మెంట్ రహిత వాతావరణం కోసం తమ కట్టుబాటును ప్రదర్శించారు.

# కర్నాటి దంపతుల స్మృతిలో సేవ ప్రతిరూపం

**బాడీ ఫ్రీజర్ ను ఉచితంగా అభి చారిటబుల్ ట్రస్ట్ కు విరాళంగా అందజేత**

**చివరికి మట్టిలో కలవాల్సిందే - సేవే శాశ్వతం దాతల భావోద్యోగం - మరణించిన వారి సేవలో - అభి ట్రస్ట్**

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కీర్తిశేషులు కర్నాటి సుబ్బారెడ్డి గారు మరియు వారి సతీమణి కర్నాటి మునెమ్మ గారి జ్ఞాపకార్థంగా, వారి కుమారులు కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, కర్నాటి నాగసుబ్బారెడ్డి, కర్నాటి వెంకటసుబ్బారెడ్డి తమ సతీమణులతో కలిసి, అభి చారిటబుల్ ట్రస్ట్ కు ఒక బాడీ ఫ్రీజర్ ను ఉచితంగా విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయబాబు కు ఈ ఫ్రీజర్‌ను అందజేస్తూ, దాతలు మాట్లాడుతూ మనిషి చివరికి మట్టిలో కలవాల్సిందే. మన దగ్గర ఎంత ధనం ఉన్నా, ఎంత స్థాయి ఉన్నా... చివరికి శరీరం మట్టిలో కలిసిపోతుంది. ఈ నేపథ్యంలో మరణించినవారికి కుటుంబం ఉన్నా లేకపోయినా, అండగా నిలుస్తున్న అభి చారిటబుల్ ట్రస్ట్ సేవలు మాకెంతో స్ఫూర్తినిచ్చాయి అన్నారు, అలాగే ఆయన సేవలు కమలాపురం మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లోను ట్రస్ట్ చైర్మన్ ఎన్. విజయబాబు గారు ఎన్నో దహనక్రియలు స్వయంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అందుకే మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఈ బాడీ ఫ్రీజర్ సేవకోసం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. విజయబాబు మాట్లాడుతూ ఈ



జీవితం శాశ్వతం కాదు. అందరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, ఒకరికి ఒకరు తోడుగా నిలబడాలి. సేవే మనిషి నిజమైన గుర్తింపు. అందరం సేవాభావంతో సమాజం కోసం కృషి చేద్దాం అంటూ పిలుపునిచ్చారు, ఎవరైనా సరే మరణిస్తే ఎవరూ లేరనే ఆలోచన వద్దు మేమున్నాం అంటున్న అభి ట్రస్ట్ సంప్రదించవలసిన నెంబర్లు 9963753987, 9398369016 సేవ చేయడానికి ఎప్పటికీ ముందు ఉంటామన్నారు..

## తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన-భూపేష్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దన పాడు గ్రామంలో మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు కలుషిత నీరు తాగి అనారోగ్యం పాలు కాకుండా శుద్ధి చేసిన సురక్షితమైన నీరు తాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తాగునీటి సిద్ధి కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇటీవల అనారోగ్య రీత్యా ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న కొత్త బాల గంగిరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల బాధ్యులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, సున్నపురాళ్లపల్లె సొసైటీ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి,మండల టిడిపి బాధ్యులు మాలెపాడు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణారెడ్డి, దాసరి రాజారెడ్డి, చిలమకూరు సుధాకర్ లతో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వాల లక్ష్యం

**- మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ నిరీక్ష రాశులను,అక్షరాసులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గోసుల వీరారెడ్డి, వెలుగు ఏపీఎం వేణుగోపాల్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని వెలుగు అని మెటర్స్, వాలింటరీ టీచర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఉల్లాస్ నిరక్షరాసులను అక్షరాసులుగా మార్చాలని మండల అధికారులు సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన చదువు రాని వారికి వాలంటరీ టీచర్లు, వెలుగు అని మేటర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి సంబంధించిన గ్రామాలలో రాత్రిపూట చదువు నేర్పించాలని వారు సూచించారు. ప్రభుత్వాలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని వేలిముద్రలు వేయకుండా ప్రతి ఒక్కరు సంతకం చేయాలని అందుకు ప్రతి ఒక్కరూ గ్రామాలలో చదువు రాని వారికి విద్య నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీ నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, కళావతి, మండలంలోని వెలుగు సీసీలు, వెలుగు అనిమేటర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటరీ టీచర్లు , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పరుగులు - ప్రజలకు మేలు

**ఉద్యోగ అవకాశాల కల్పన - లోకేష్ పట్టుతో - కొప్పర్తి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న లోకేష్ - శుభాకాంక్షలతో - లేబాక నాగేశ్వర్ రెడ్డి**

**వల్లూరు మేజర్‌న్యూస్ :** నిరుద్యోగులైన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కిలక పాత్ర పోషిస్తుందని వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు, కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న లోకేష్ కు పుత్తా వారి ఆధ్వర్యంలో స్వాగతం పలికిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, అనంతరం లోకేష్ తో కలిసి ఆయన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు పురుషులు సమానమేనని పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రయత్నం ఆయన కష్టం ఎంతో ఉందని తెలిపారు, కమలాపురం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత నారా లోకేష్ కె అన్నారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా సాగు తుందన్నారు, కమలాపురం నియోజకవర్గంలో పరిశ్రమల సాధనలో వారి పాత్ర ప్రాధాన్యతతో ఉందని తెలిపారు, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయని, కడప జిల్లాలో



నిరుద్యోగులకు అండగా నిలబడతారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, లోకేష్ సహకారం, పుత్తా వారి పట్టుదలకి అభివృద్ధి జరుగుతుందన్నారు, కూటమి ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో కడప జిల్లాకు మరింత మేలు జరుగుతుందన్నారు, ఆయనతోపాటు వల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## స్వచ్ఛంద సేవకులకు సత్కార పూదండ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** భగవత్సబందమైన కార్యక్రమాలకు సేవలందిస్తున్న మహిళా మణులను సత్కరించుకోవడం భగవంతుని సేవగా భావిస్తున్నామని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం, సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ వ్యవస్థాపకులు కాల్వ సోమ కళానాథరెడ్డి బుధవారంపాత కడప సనాతన ధర్మ సామూహిక ప్రార్థన దేవాలయాల సంస్థ ప్రాంగణం లో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మూల మాట్లాడుతూ తిరుమల, శ్రీశైలం, ఒంటిమిట్ట మొదలైన పుణ్యక్షేత్రాల్లో జరిగే ఉత్సవాల్లో అనేకమంది మహిళలు స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని తెలిపారు. దర్శన సమయంలో భక్తులను వరుస క్రమంలో పంపడం, స్వామివారికి పూలమాలలు తయారు చేయడం, భోజనాలు వడ్డించే సమయంలో సహకరించడం, భక్తులకు అనుకూలంగా నీటి వసతులను కల్పించడం చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలలో రెండు రోజులు జరిగిన వైయస్సార్ కడప జిల్లా రచయితల మహాసభల్లో మహిళలు స్వచ్ఛందంగా చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. కాల్వ సోమ కళానాథరెడ్డి ప్రసంగిస్తూ ప్రతిరోజు మహిళలు సనాతన ధర్మ సామూహిక ప్రార్థన దేవాలయాల సంస్థకు వచ్చి సామూహిక ప్రార్థనలు చేయడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం కాల్వ కృష్ణవేణి, దేవగుడి కుమారి, కర్నాటి కృష్ణవేణి, గజ్జల యశోద, వెన్నపూస రేణుక, మోపురి లక్ష్మీదేవి, వెన్నపూస ప్రసన్న, శివమ్మ, వెన్నపూస రుక్మిణి, గొర్ల నాగేశ్వరి, గోసుల రేణుక, విజయ, లక్ష్మీ నరసమ్మ, పద్మ, రామయ్య గారి లక్ష్మీదేవి లను, అలానే సామాజిక కార్యక్రమాల్లో తన వంతు సేవలందిస్తున్న మామిళ్ళ లోకనాథం, అర్జున్ రెడ్డి (లోకేష్ ), దిలీప్ జైన్, అవ్వారు సత్యనారాయణ, వెన్నపూస ముని రెడ్డి, సాగర్ స్వామి, సుధాకర్ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## సిద్ధవటం కోట ఉత్సవాలు జరపాలి

**గౌరవాధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంత రావు**



**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** కడప జిల్లాకు పూర్వం జిల్లా కేంద్రంగా వెలుగొందిన సిద్ధవటం కోట చరిత్ర ఎంతో గొప్పదని ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ కోట ఉత్సవాలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ భారత పర్యాటక సంస్థ గౌరవాధ్యక్షులు,భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ డా. గానుగ పెంట హనుమంత రావు కోరారు.బుధవారం కడపలోని కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యాటక పితామహుడు సంస్థ వ్యవ స్థాపకులు సిద్ధవటం సీతారామయ్య ఆశయాల సాధనకు సంస్థ పని చేస్తుందని చెప్పారు.సిద్దులు, ఋషులు , యోగుల ఆవాసమైన సిద్ధవటం తాలూకా ప్రాంతంలో రాష్ట్రంలో ఎక్కడ లేనన్ని శివాలయాలు, ప్రాచీన దేవాలయాలు, శాసనాలు, శిల్ప సంపద ఉంద న్నారు,8 వ శతాబ్దానికి చెందిన ఈ సిద్ధవటం కోటను ఉదయగిరి సామంత రాజులు, మట్లి రాజులు నవాబులు ఆంగ్లేయులు పాలించారని చెప్పారు.ఇందులో బాగంగా అతి ప్రాచీనమైన జ్యోతి సిద్దేశ్వర దేవాలయాలు, నిత్య పూజయ్య స్వామి కోన,కపిల తీర్థేశ్వర స్వామి వనేశ్వరం.రాష్టకూట చక్రవర్తులు నిర్మించిన మాచుపల్లె రేణుకా ఎల్లమాంబ ఆలయాలు ఉన్నాయన్నారు. పర్యాటక ప్రదేశాలను వెలుగులోకి తెచ్చేందుకు జిల్లాలోని కళాకారులను ఏకం చేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఆసక్తి గల వారు తమకు దగ్గరలో ఉన్న ప్రాచీన పర్యాటక ప్రదేశాల వద్ద ప్రదర్శన చేసి ఎంట్రీలను పంపాలని సూచించారు.ఇందులో ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ టైటిల్ గెలుచుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివరాల కోసం 83 09710250 సెల్ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతి జార్జి,ప్రధాన కార్యదర్శి మురికినాటి శ్రీనివాసులు పాల్గొన్నారు

## హమిద్ ను పరామర్శించిన ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప నగర 41 వ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎస్ .హమీద్ ని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి పరామర్శించారు. వివరాలకు వెళితేఎస్. హమీద్ అనారోగ్యం కరణంగా ఆపరేషన్ చెపించుకొని తన ఇంటివద్ధ ఉన్నారని తెలుసుసుకోని హమీదు నివాసం దగ్గరకి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులపై పరామర్శించి ధైర్యం చెప్పిన ఆరోగ్య విషయాలు జాగ్రత్త వహించి అరెస్టు తీసుకోవాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమల్ బాషా,జాకీర్, దినకర్ రెడ్డి, జవహార్, సిరాజ్, తనహా,అబిద్ తదితర నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నరు.

## చంద్రబాబు పాలనలో సంపద ఆవిరి అవుతోంది

### - అప్పులు చేయడంలో వైకాపా, టీడీపీ దొందూ దొందే



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఏపి సిఎం చంద్రబాబు పాలనలో సంపద ఆవిరి అవుతోందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. 2023-24 ఆర్థిక బడ్జెట్ పెట్టుబడి వ్యయం రూ.23,589 కోట్లయితే 2024-25 కు రూ.19176 కోట్లు మాత్రమే అన్నారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రూ.4413 కోట్లు తగ్గినట్లు తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి బాగా తగ్గిందని, రియల్ ఎస్టేట్ ధమాల్, జీఎస్టీ వసూళ్లు దేశమంతా పెరుగుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తగ్గడం విడ్డూరమన్నారు. అలాగే గత వైకాపా పాలనలో అదనపు అప్పు రూ.6.5 లక్షల కోట్లని, ప్రస్తుత కూటమి పాలనలో 15 నెలల్లోనే రూ. 2.90 లక్షల కోట్లు అప్పు చేసి ఆల్ టైం రికార్డు సాధించినట్లు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని విమర్శించి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అంతకుమించి అప్పులు చేస్తోందన్నారు. అప్పులు చేయడంలో వైకాపా, టీడీపీ కూటమి దొందూ దొందేనని విమర్శించారు. కొణిజేటి రోశయ్య ఆర్థిక మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణనీ పాటిస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి పోకుండా కాపాడినాయని తులసిరెడ్డి గుర్తు చేశారు.

## దృష్టి లోపం ఉన్న విధ్యార్థులకు పరిక్షలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దృష్టి లోపం ఉన్న విధ్యార్థులను గుర్తించి వీరికి కంటి అద్దాలు పంపిణీ చేసేందుకు పరిక్షలు నిర్వహించారు. బుధవారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల, మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను కంటి వైద్య అధికారి డా.రెడ్డెన్న పరిక్షలు చేశారు. దాదాపు 420 మంది విద్యార్థులకు కంటి పరిక్షలు నిర్వహించగా 31 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాషిణి, శాంతి, నిహారిక, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ప్రిన్సిపాల్ సుగుణ, స్టాఫ్ నర్సు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణం సందర్భంగా ఆదివారం ఆలయం మూసివేత



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :**

పట్టణ నడిబొడ్డున వున్న అగస్తీశ్వరాలయాన్ని గ్రహణ సమయం ముగిసే వరకు ఆదివారం మూసివేస్తు న్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12:30 నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తు న్నట్లు వివరించారు. సోమవారం ఉదయం 6 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంట నమోదు తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలోని అచ్చి వెల్లి గ్రామములో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ భాగంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరు రైతు సేవ సిబ్బంది ని సంప్రదించి తమవంతు బాధ్యత గా చేపించు కోవాలని తెలిపారు.ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయాలని తెలిపారు.పంట నమోదు చేపించుకొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ క్రాప్ గడువు ఈ నెల వరకు పొడిగించారు కనుక రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు జిప్సం, పనిముట్లు కావాలన్న వారికి తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా మీకు సరఫరా చేస్తామని అన్నారు ఏఈఓ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపికను తెలుసుకోవడానికి మొలక శాతం 85% తప్పనిసరిగా ఉండాలి కాబట్టి వాటిని ల్యాబ్ ద్వారా మేము తెలియజేసి చెప్పడం జరుగుతుంది అదేవిధంగా రసాయన ఎరువులు క్వాలిటీని నాణ్యతను గుర్తించడం కూడా ల్యాబ్ ద్వారా చేయడం జరుగుతుంది రైతులు ఉచితంగా వాటిని పులివెందుల అబ్బునందు ఉన్న ల్యాబ్ లో మీరు టెస్టింగ్ చేయించుకుని మంచి విత్తనాన్ని, ఎరువులనువిత్తు కోవాలని వాటిని మీరు సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా రసాయన వ్యవసాయాన్ని చేసి పెట్టుబడి ఎక్కువై వాటి ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించి భూమి గట్టిపడిపోయింది పురుగుమందులు రసాయనాలు వేసిన ఆహారాన్ని తీసుకున్న ఆరోగ్యాలు వ్యాధులతో దెబ్బతినిపోవడం జరుగుతున్నది కాబట్టి అందరూ కూడా ప్రకృతి పరంగా జీవామృతం, ఘనజీవామృతం వాడుతూ భూమి సారవతాన్ని పెంచడానికి నవధాన్యాలను వేసుకొని వాటిని పూతదశలో భూమిలోకి కలయదున్నాలి భూమికి కావలసిన కార్బన్ పెరుగుతుంది పంటల తెగుళ్ళకు పురుగులకు పురుగుమందులు వాడకుండా కషాయాలు వాడుకోవడం వల్ల మంచి నాణ్యమైన ఆహారాన్ని మనం అందించిన వాళ్ళమవుతామని ఇది ప్రతి ఒక్క రైతు కూడా పాటించి భావితరాలకు నాంది పలకాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , ఈక్రాప్స్ లక్ష్మీదేవి, జయలత, బి టి ఎమ్,ఏ టి ఎమ్,, వి ఏ ఏ, వి హెచ్ ఏ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల భీమా తప్పనిసరి చేయించుకోవాలి

## ఏవో బలగంగాధర్ రెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలంలోని విశ్వనాధపురం మరియు అక్కులాయ పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రాబోయే కాలంలో పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులు అవుతారని కాబట్టి ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంటనమోదును వారి బాధ్యతగా చేసుకొవాలని సూచించారు. పంట నమోదు కొరకు రైతులు వారికి సంబంధించిన 1బి,ఆధార్ కార్డుల జిరాక్స్ లు మరియు మొబైల్ నెంబర్ ను తీసుకొని సచివాలయం వద్ద ఉన్న రైతు సేవాకేంద్రం లేదా వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలియచేశారు.అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకాలకు ఏ విధంగా అర్హులు అవుతారు లేదా అనర్హులవుతారు అనే అంశాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.అలాగే ఆ గ్రామాలలో సాగు చేసే వివిధ రకాల పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సందీప్ కుమార్, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో పలు అభివృద్ధి పనులు

**జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ**

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలి..వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి**




**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం లోని అన్ని గ్రామాలల్లో ఎంపీపీ, జడ్పీటీసీ నిధులతో మండలం లో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక చొరవ చూపినట్లు జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ, పేర్కొన్నారు.బుదవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సభాభవనం నందు ఎంపిడిఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు మండల లోని అన్ని పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు.అధికారులు ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని అలా చేయని పక్షం లో కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.సంవత్సరాలు గడుస్తున్న అర్హులైన వారికి వితంతు పెన్షన్ల ను అధికారులు అమలు చేయలేక పోతున్నారు అని అన్నారు.సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు,ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులుచేస్తున్నట్లు వివరించారు. ముఖ్యముగా త్రాగునీరు,స్కూల్ లు అంగన్వాడీ కేంద్రాలకు ,హాస్టల్ లకు మౌలిక సదుపాయాలు కల్పించాలనీ అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. రైతు సోదరులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు, ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఏస్ ఏ ఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన తాగునీరు సమస్య ఉంటే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు.అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. అలాగే మండల పంచాయతీ రాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండలం లో వివిధ నిధులతో చేపట్టిన పనుల వివరాలను సభదృష్టికి తీసుకువచ్చారు. ఏ పి యం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్వాక్రా రుణాలు విరివిగా అందిస్తాం అని,అలాగే సబ్సిడీ ద్వారా అందించే సోలార్ల ను ఉపయోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, నీలావతి, ఎంపీటీసీ లు, రామచంద్ర రెడ్డి బాబ్జాన్,లక్ష్మీదేవి,సర్పంచ్ లు నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి,మూలి చెన్నారెడ్డి, నాగప్ప,అర్జున్,అధికారులు,వ్యవసాయ అధికారి ఓబులేష్, పి ఆర్ ఎ ఈ అబ్దుల్లా, ఏపీఎం ఆంజనేయులు,డాక్టర్ శరణ్య, ఐసిడిసి అధికారులు హసీనా,పంచాయతీ సెక్రటరీ లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఐకాన్ విల్లాస్‌లో అంతులేని అక్రమాలు

**ఈ అక్రమాలపై విచారణ జరిపించాలి..**
**పంట కాలువలను, దేవుడి భూమిని ఆక్రమించి నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.**
**రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ఐకాన్ విల్లాస్ లో అంతులేని అక్రమాలు చోటుచేసుకున్నాయని, బ్రోచర్ లో ఇచ్చిన వసతులన్నీ ఏర్పాటు చేయాలని, నివాస దారులపై కాంట్రాక్టర్ చేస్తున్న పెత్తనాన్ని సహించబోమని.. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రముక్కపల్లి రైల్వే వంతెన సమీపంలోని విశ్వనాధపురం ఐకాన్ విల్లాస్ లో ఆయన తన ప్రతినిధుల బృందంతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐకాన్ విల్లాస్ కాంట్రాక్టర్ డబ్బు, అధికార బలంతో విల్లాస్ లో చేస్తామన్న పార్కు, కమ్యూనిటీ హాలు, క్లబ్, సిమ్మింగ్ పుల్, జిమ్, విశాలమైన రోడ్లు.. ఇలా ఏ ఒక్క వసతిని కాంట్రాక్టర్ ఏర్పాటు చేయలేదని, వాటిని అడిగిన ఇంటి యజమానులపై కాంట్రాక్టర్ దాడులకు, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, ఈ విల్లాస్ లో పంట కాలువల భూములు, దేవుడి భూములు ఉన్నాయని, వీటితోపాటు కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఎవరైనా కాంట్రాక్టర్ భవనాలు నిర్మించి ఇంటి యజమానులకు అప్పగించే అంతవరకే ఆయన బాధ్యత ఉంటుందని, ఇక్కడ మాత్రం కాంట్రాక్టర్ భవిష్యత్ రోజుల్లో మెయింటెనెన్స్ కూడా నేనే నిర్వహిస్తానని దీనికి కుటుంబం నుంచి 1500 రూపాయలు డబ్బు చెల్లించాలని డిమాండ్ చేయటం ఏమిటని, పైగా ఆయన నిర్మాణానికి ఉపయోగించిన విద్యుత్తు బిల్లులు ఇంటి యజమానులపై వేయటం ఏమిటని రవిశంకర్ రెడ్డి ప్రశ్నించారు. ఐకాన్ విల్లాస్ లో జరిగిన



అవినీతి అక్రమాలు దౌర్జన్యాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, కాంట్రాక్టర్ నాడు చెప్పిన పనులన్నీ పూర్తి చేసే విధంగా చూడాలని, అలా లేని పక్షాన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో చేర్చి,అరెస్టు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, ఇందులో జరిగిన అక్రమాలపై రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పూర్తి ఆధారాలతో ఉందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్, రవి, ప్రతాపరెడ్డి, ముని రెడ్డి, బాలి రెడ్డి, గంగన్న, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగినప్పుడు కనిపిస్తుందా. ఆర్ అండ్ బి అధికారులకు సిపిఐ

**ఎంతమంది ప్రజలు, ఎన్నో వాహనాలు పాడైపోయిన ఆర్ అండ్ బి అధికారులకు కనపడవా సిపిఐ సూటి ప్రశ్న**

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు గిద్దలూరు రోడ్డు లోని. సబ్ స్టేషన్ దగ్గర బ్రిడ్జి దగ్గర పోరుమామిళ్ల రోడ్డులోని ట్రైల్స్ అంగడి దగ్గర , ప్రధాన రహదారిపై ఏర్పడిన మోకాటి లోతు గుంతలు పూడ్చే అధికారులు లేరని సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ , మండిపడ్డారు. కలసపాడు మండలంలోని. పోరుమామిళ్ల టు గిద్దలూరు ప్రధాన రహదారి లోని కలసపాడు ట్రైల్స్ అంగడి వద్ద మోటార్ సైకిల్ వాహనదారులు ఎంతమంది గుంతల్లో పడి వాహనాలు డ్యామేజీ, అయి కాళ్లు చేతులు విరిగిన, ఎన్ని లారీ, ఆల్ వ్యాన్, బస్సు ల వాహనాలు కట్టలు విరిగిపోయిన, ఈ రోడ్డుకు మాకు ఎలాంటి సంబంధం లేదు అన్న రీతిలో ఆర్ అండ్ బి అధికారులు ఉండడం సిగ్గుమాలిన చర్య అన్నారు . సిద్ధ మూర్తి పల్లె దగ్గర గంగాయిపల్లి దగ్గర ప్రధాన రహరిలో మోకాటి లోతు గుంతలతో ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.




రహదారిపై ఇంత గుంతలు ఉంటే రాత్రిపూట వాహాదారుల పరిస్తితి ఏమిటన్నారు. ఇప్పటికైనా రోడ్ల భవనాలు శాఖ అధికారులు మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ అన్నారు.

# రైతులు బిందు సైద్యం పరికరాలు అమర్చుకోవడం వలన అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చు

## జిల్లా ఉద్యనాధికారి రవి చంద్ర బాబు

**బద్వేల్ (కాశినాయన )మేజర్‌న్యూస్ :** రైతులు బిందు సైద్యం పరికరాలు అమర్చుకోవడం వలన అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యనాధికారి రవి చంద్ర బాబు తెలిపారు .బుధవారం నాడు కాశీనయన మండలం,సేవిశెట్టిపల్లె, రైతుసేవ కేంద్రం పరిధిలో జిల్లా ఉద్యానధికారి , వైయస్సార్ జిల్లా " ఉల్లి సాగు చేస్తున్న పొలాలను సందర్శించిన జిల్లా ఉద్యనాధికారి రవి చంద్ర బాబు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 14 వేల ఎకరాలలో ఉల్లి ఖరీఫ్ పంటగా రైతులు సాగు చేస్తున్నారు . ఎగుమతి ఆధారిత కేపీ ఉల్లితో పాటు పెద్ద బళ్ళారి, చిన్న బళ్ళారి ఉల్లి రకాలు కూడా సాగులో ఉన్నాయి.అలాగే ఉల్లి పంట సాగు చేసే సమయంలో విత్తన ఎంపిక నుండి రైతు మెలవులు పాటించి , సంకర రకాలను ఎన్నుకోని సాగు చేయాలని ఆయన కోరారు. బిందు సేద్య పరికరాలను అమర్చుకొని , ఎత్తు మళ్ళ పద్ధతిలో సాగు చేయడం వలన సాగు ఖర్చు తగ్గించుకొనుటయే కాకుండా దిగుబడిని , గడ్డ నాణ్యతను పెంచుకోవచ్చునని తెలిపారు. బిందు సేద్య పరికరాలు అమార్చుకొనుటకు రైతులకి 90 నుండి 50 శాతం వరకు రాయితీ ప్రభుత్వం వారు అందిస్తున్నారని , సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. ఉల్లిని పూర్తిగా గడ్డలు ఉరిన తర్వాత కోయడం ద్వారా పంట నాణ్యతను, దిగుబడిని పెంచుకోవడం జరుగుతుందని, తొందరపడి ఎవ్వరు కూడా ముందుగా కోయకుండా ఉండాలని కోరారు..అలాగే రైతు స్తాయిలో ఉల్లి పంటకి సరైన నిల్వ చేసుకొనే గోదాములు ఇక్కడ ఏర్పాటు చేసుకోక పోవడం వలన పంట కోసిన వెంటనే అమ్ముకోవడం జరుగుతుంది. సరైన ధర రాకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందరి చెప్పారు. పంట కోసిన తర్వాత కూడా సరైన నిలవ




పద్ధతులు పాటించక పోవడం వలన గడ్డలు కుళ్లిపోవడం కూడా జరుగుతుంది. రైతు స్తాయిలో ఉల్లి నిల్వ గోదాముల నిర్మాణం కొరకు ఉద్యాన శాఖ 50 శాతం రాయితీ అందిస్తుందని , వాటిని రైతులు వాడుకోవాలని కోరారు . 25 టన్నుల నిల్వ సామర్థ్యం గల ఒక్కో యూనిట్ ధర రూ.1.75 లక్షలు కాగా రైతు వాటా రూ.87,500 చెల్లించవలసి ఉంటుందని తెలిపారు . ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఒక్కొక్క గోదాములో దాదాపు 25 టన్నుల వరకు నిల్వ చేసుకోవచ్చునని చెప్పారు. అలాగే ప్రతి రైతు తన పొలం లో ఏ పంట వేసిన పంట వేసిన వెంటనే సంబధిత గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను కలిపి పంట నమోదును తప్పకుండా చేసుకోవాలని కోరారు. అలా చేసుకున్న రైతులే పంట భీమా అర్హత పొందలన్న , పంట నష్ట పరిహారం పొందుటకు, బ్యాంక్ లో పంట రుణాలు పొందాలన్నా లేదా ఇతర ఏ ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందలన్న పంట నమోదు ప్రామాణికం అని రైతులకి ఆయన చూసించారు .ఈ కార్యక్రమంలో ఇంకా మండల ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి , గ్రామ ఉద్యాన సహకరిని సురేందర్, డ్రిప్ కొంపని ప్రతినిధి చంద్ర శేఖర్, నారాయణ, ఉల్లి సాగు చేసే ఓబుల్ రెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డితో వైసిపి శ్రేణులు కలయిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పులివెందల మూడు రోజులు పర్యటనలో భాగంగా తిరుగు ప్రయాణంలో పులివెందుల పురపాలక చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు కలవడం జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో పులివెందుల నియోజకవర్గ రాజకీయ పలు అంశాలను సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి తెలియజేస్తూ, ప్రతి వైకాపా నాయకుడు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అధైర్పడవద్దని మన వెంట జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి లు మన వెంట ఉన్నారని వారిలో మనోధైర్యాన్ని నింపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి రానున్న రోజులు మంచి రోజులు ఉన్నాయని, కూటమీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, వైకాపా పార్టీని నమ్ముకున్న వారిని ఎప్పుడూ విడిచి పెట్టమని, వారికి ఎన్ని ఇబ్బందులు కలిగిన తోడు నీడగా ఉండి కాపాడుకుంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు

**వరి సాగు మధ్యలో యూరియా కొరత - ప్రవేట్ డీలర్లు వేధింపులపై రైతుల ఆవేదన - తాసిల్దార్ కార్యాలయంలో - రైతు సంఘం వినతి పత్రం**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు మండలంలో ఖరీఫ్ పంట సాగు తీవ్రంగా సాగుతున్న వేళ, రైతులకు అవసరమైన యూరియా ఎరువు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల సమితి వారు అన్నారు, బుధవారం వల్లూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన సంఘం నేతలు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు, ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా వచ్చినా, కేసీ కెనాల్ ఏరియా కింద మరియు బోరుబావుల ఆధారంగా రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారు, అయితే వరి పంటకు అత్యంత కీలకమైన యూరియా ఎరువు సరిపడా లభ్యం కావడం లేదన్నారు, ప్రైవేట్ ఎరువు డీలర్ల తీరుపై మండిపడిన రైతు సంఘం వాళ్లు, యూరియా తక్కువగా ఉంచి, ఇతర ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నారు, ఇది పూర్తిగా రైతుల పట్ల అన్యాయంగా మారింది ప్రభుత్వమే తగిన మోస్తరు యూరియాను పంపిణీ చేయకపోవడమే ఇందుకు కారణం అన్నారు, అధికారులు తక్షణం జోక్యం చేసుకుని, యూరియా కొరత నివారించాలని, రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి, మండల నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మాతృ శిశు సంక్షేమం ముఖ్యం

**- జిల్లా మలేరియా అధికారిని మనోరమ**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మాతృ శిశు సంక్షేమం ముఖ్యమని జిల్లా మలేరియా అధికారిని మనోరమ అన్నారు. బుధవారం ఎర్రగుంట్ల అర్బన్ పరిధిలోని వాక్సినేషన్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గర్భవతుల, పిల్లల వ్యాక్సినేషన్ రికార్డ్స్ ల ను పరిశీలించారు. ఎటు వంటి కాలయాపన లేకుండా చూడాలని ఏఎన్ఎం, ఆశాలకు ఆదేశించారు. ప్రతి బుధవారం,శనివారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా తప్పిదాలు జరుగుతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అర్బన్ వైద్యాధికారి డాక్టరు శ్రీనాథ్‌రెడ్డి పి హెచ్ సి ఓబులేసు ఎంపీహెచ్ఇఓ శంకర్‌రెడ్డి లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దోమకాటు - ఆరోగ్యానికి చేటు

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ మినీ సచివాలయం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్డు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత తెలియజేయాలని డాక్టర్: ఖాజా మొద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమములో బాకరాపురం వైద్యాధికారి డాక్టర్: శాంతి కుమార్ సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్.ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని టేకురుపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పాఠశాల నందు సభ్యత్వ నమోదు కార్యక్ర మము జరిగింది.ఈ కార్యక్రమం నందు ప్రధానోపాధ్యాయులు బాలగంగిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఎ, పి ఆర్ సి, ఐ ఆర్ 30% లను వెంటనే ఇవ్వాలని కోరారు. స్టేట్ కౌన్సిల్లర్ లు సురేంద్రనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ మూల్యంకన పుస్తకాల వలన ఉపాధ్యాయులకు పని భారం, ఒత్తిడి పెరిగిందని తెలిపారు. 2003 డీఎస్సీ వారికి ఓపిఎస్ ను ను అమలుచేయాలని కోరారు.కార్యక్రమం నందు ఉపాధ్యాయులు సీతారామిరెడ్డి, శ్రీను, సత్తార్, శేషారెడ్డి, రామ సుబ్బయ్య, భూపాల్ రెడ్డి,నరసింహారెడ్డి, ప్రసాద్, గురయ్య,జాఫర్, జ్యోతిలు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థికాభివృద్ధే చంద్రన్న లక్ష్యం

### స్త్రీశక్తి విజయోత్సవ సభంలో పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** మహిళా ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. కడప నగరంలోని అక్కాయపల్లి లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ లో భాగంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, సాధికారత కోసం ప్రారంభించిన స్త్రీశక్తి పథకం కడపలో విజయవంతంగా అమలవుతుండటం గర్వకారణమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం వలన కుటుంబ ఆర్థిక భారం తగ్గిందని, ఇది నిజమైన స్త్రీ సాధికారతకు నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# వై.వి.యు.అభివృద్ధికి అరకొర నిధులేనా?

## 10 కోట్ల నిధులు ఎలా సరిపోతాయి పెండింగ్ పనులు పూర్తిచేస్తే దేశంలోనే మంచి ఇవివర్సిటీ లేనిపక్షంలో ఆందోళనలు ఉద్రుతం చేస్తాం ఆర్ ఎస్ ఎఫ్. డిమాండ్

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయం అభివృద్ధి జరగాలంటే అరకొరగా 10 కోట్ల రూపాయలు రాష్ట్ర ఉన్నత విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారు కేటాయించడం దారుణం అని ఇవి వర్సిటీ అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని తక్షణమే 100 కోట్ల రూ. నిధులు కేటాయించాలని ఆర్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్.ఎస్.ఎఫ్. కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ,, మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు వర్సిటీ అభివృద్ధి పనుల పేరుతో కంటితుడుపు గా 10 కోట్లు కేటాయించారన్నారు. ఆర్ఎస్ఎఫ్ గత నెల రోజులకు పైగా ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని, వెనుకబడిన కడప జిల్లాలో వున్నా వైవియు అభివృద్ధి జరగాలంటే దేశంలోనే ప్రముఖ యూనివర్సటీ ల స్థానం లో వుండాలంటే 100 కోట్ల నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. మంగళవారం చేసిన శంకుస్థాపన లో కేవలం నిర్మాణం మధ్యలో ఆగిపోయిన అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఆడిటోరియం కు మాత్రమే ఉన్నాయని, కానీ 20 సం. లు గా నిర్మాణ దశలో ఆగిపోయి వున్నా మేనేజమ్మెట్ బ్లాక్, గర్ల్స్ హాస్టల్, హాస్పిటల్, ప్రహరీ గోడ, అదేవిధంగా వైస్ ఛాన్సలర్ బంగ్లా, రిజిస్ట్రార్ బంగ్లా, టీచింగ్, నాన్ టీచింగ్ నివాస సముదాయాలు, స్కూల్ ఇలా ఆగిపోయిన వైవియు



ఏర్పాటు ప్రణాళికలోని అంశాలు పూర్తి అయితే, ఇప్పటికే పరిశోధనలు, భోదనాలల్లో మంచి పేరున్న వైవియు దేశంలోనే ఉన్నత స్థాయి యూనివర్సిటీ గా ర్యాంక్ లో ఉంటుందన్నారు.. అదే విధంగా వైవియు లో ఏర్పాటు కావాల్సిన ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా, బిఎడ్ కోర్స్ ల ఏర్పాటులో కూడా మంత్రి నారా లోకేష్ గారు మాట్లాడలేదని, వైవియు అభివృద్ధికి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కన్వినర్ వంశీ, చెన్నకేశవ, సాయి పాల్గొన్నారు..

## నూతన సిఐని కలిసిన టిడిపి శ్రేణులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారామిరెడ్డి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పులివెందుల టిడిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, కాసిం వలి లు సీఐ సీతారామిరెడ్డి ని కలిసి దుశ్శాలువతో సత్కరించి జాతీయ పతాక మూడు సింహాల బొమ్మను అందించి పులివెందుల సిఐ గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం పులివెందుల ప్రజల సమస్యల పట్ల అందుబాటులో ఉండాలని, పలు విషయాలను వారితో చర్చించారు. అనంతరం సీఐ వారితో ప్రజా సమస్యల పట్ల ప్రజలకు చేరువై వారి సమస్యలు తీర్చే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, అంతే కాకుండా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో బాధ్యతాయుతంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 6వ తేదీ ఛలో విజయవాడ :ఎస్ఎఫ్ఐ

### పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు వెంటనే విడుదల చేయాలి.




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 6 వ తేదీన విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఛలో విజయవాడ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఏదైతే రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని , జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియం బర్స్మెంట్ అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు నెలకు 3000 రూపాయలు మెస్ చార్జీలను పెంచాలని పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తుంది అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చినటు వంటి హామీలు ఏమి కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయక పోవడం సిగ్గుచేటని అలాగే రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు పై ఎస్ఎఫ్ఐ ఇప్పటికే దశల వారి పోరాటాలు నిర్వహించిందని అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ ప్రతినిధులకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు.

## రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం జరగడం సరికాదు

### ఏపీ ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ సుబ్లి



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** రెండు వర్గాల మధ్య ఘర్షణ దురదృష్టకరమని మనమందరం మనుషులమే నినాదంతో ఇరువర్గాలని స్థానిక నాయకులు ఏమి చేయకుండా రెండు వర్గాల పై ఆద్యం పెట్టడం సరికాదని ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ సుబ్లి సాహెబ్ అన్నారు. అనంతరం కడప నగరం రవీంద్ర నగర్ లోని ముతవల్లి మత పెద్దలు సయ్యద్ షా మహమ్మద్ తహిరుల్లా ఖాద్రి రాష్ట్ర అధ్యక్షులు సుబ్లీ సాహెబ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బుధవారం ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లి, చెన్నూరు లలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘర్షణలు జరిగేటప్పుడు స్థానిక నాయకులు ఇద్దరికీ సర్ది చెప్పాలి కానీ వారికి ఆద్యం పోయడం సరికాదన్నారు. మనమందరం అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలని కోరారు. అలాగే రాబోయే జనవరి నెలలో కడప నగరం లో రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే దీని ఇస్తిమా కార్యక్రమానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ ముస్లిం పెద్దలు ఏపీ ఎంహెచ్పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ సుబ్లీ సాహెబ్, పోలిట్ బ్యూరో సభ్యులు టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఎగబడ్డ రైతన్నలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని యూరియా లేక రైతన్న లు బ్లాక్ లో తను సాగు చేసుకుంటున్న పొలం కోసం 500 నుంచి 600 కొనడం జరిగింది బుధవారం పుల్లారెడ్డిపల్లి గ్రామ సచివాలయానికి. యూరియా రావడంతో. రైతన్నలు పరుగులు పెట్టి యూరియా కోసం ఎగబడ్డారు కానీ కొంతమంది రైతులకు మాత్రమే అందినది కొంతమంది రైతులు యూరియా అందక నిరాశగా ఇంటికి వెళ్లిపోయారు రైతన్న కష్టాలు తీర్చడానికి ప్రతి సచివాలయానికి యూరియా అందుబాటులో ఉండాలని రైతుల కష్టాలు తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57 వర్తించేలా చర్యలు

## – పిఆర్టియు రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కడప జిల్లా పర్యటన సందర్భంగా చింతకొమ్మదిన్నె నందు పి ఆర్ టి యు రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ కలిసి వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఈ విషయంపై శాఖ మంత్రి లోకేష్ బాబు తో వివరించడం జరిగింది. 1-09-2004 కంటే ముందు నోటిఫికేషన్స్ ద్వారా నియామకాలు పొంది అప్పటి ప్రభుత్వాలు పాలన పరమైన నిర్ణయాలతో నోటిఫికేషన్ లో లేని సీపీఎస్ విధానం లోకి బలవంతంగా నెట్టివేయబడిన ఉద్యోగులు పోలీస్ వారు 1821 మంది, గ్రూప్ 1 గ్రూప్ 2 నోటిఫికేషన్స్ ద్వారా 1800 మంది 2003 డిఎస్సీ ద్వారా నియామకం పొందిన 7361 ఉపాధ్యాయులకు కేంద్రప్రభుత్వం 2023 నవంబర్ 20 వ తేది న మెమో 57 ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఓపిఎస్ విధానం లోకి తీసుకురావడానికి అవకాశం కల్పించారు. ఈ విధానం ద్వారా దాదాపు భారత దేశం లోని 16 రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించి అమలు పరచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా రైల్వే శాఖ, తపాల శాఖ,సెంట్రల్ ఎక్సైజ్ , విజిలెన్స్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు 57 మెమో ద్వారా పాత పింఛన్ విధానము కల్పించడం జరిగింది.గత మాసము లో తెలంగాణ హై కోర్ట్ కూడా తన జడ్జ్ మెంట్ ద్వారా అక్కడి 57 మెమో ను అమలు పరచి పాత పింఛన్ విధానము వర్తించే లా చేయమని అనుకూలమైన తీర్పుఇవ్వడం అక్కడి ఉద్యోగ ఉపాధ్యాయులకు గొప్ప విజయం లా భావిస్తున్నాము. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే ఈ 57 మెమో వర్తించేలా చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించి తీవ్ర అన్యాయం చేయడం జరిగింది. కాబట్టి ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం లోని పెద్దలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి. వి. యన్. మాధవ్ కలిసి ఆలోచించి దాదాపు 10982 వేల కుటుంబాలకు న్యాయమైన సమస్యను పరిష్కరించి పాతపింఛన్ విధానము వర్తించేలా తగు చర్యలు తీసుకోవాలని పిఆర్టియు రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.



## రామాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగా ఏకాదశి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని రామాపురం మహా పుణ్య క్షేత్రం భక్తిశ్రద్ధలతో ఆలయంలో భక్తులు కదలికలతో కళకళలాడింది. నిత్య కల్యాణ దేవతా మూర్తులుగా వెలుగొందుతున్న రామాపురం పుణ్యక్షేత్రంలో బుధవారం జరిగిన పరివర్తన ఏకాదశి సందర్భంగా ప్రత్యేక వైభవం నెలకొంది. ఉదయం ఆలయంలో మోక్ష నారాయణ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహి ంచగా, భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునే భాగ్యం పొందారు.సాయంత్రం వేళలో ఆలయ ప్రాంగణం, మాడ వీధులలో స్వామివారి విహారోత్సవం జరగగా భక్తులు మహా మంగళ హారతులతో, వాయిద్యాలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో తీర్థ ప్రసాదాలు , అల్పాహారం భక్తులకు ఏర్పాటు చేశారు.

## వైసీపీ వారు గతంలో తప్పులు చేయలేదా



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : వైసీపీ వారు గతంలో తప్పులు చేయలేదా అని 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో వైసీపీ వారు బిల్లులు అధికంగా వసూలు చేసుకున్నారని, టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్ కాంట్రాక్ట్ లు లెస్ వేయాలని ఎమ్మెల్యే, తాము తెలిపితే వైసీపీ కౌన్సిలర్లు ప్రతిఘటిస్తున్నారని, గతంలో వైసీపీ పాలనలో అన్ని టెండర్లు హై కే వేశారని వివరించారు. తాను ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయలేదని తెలిపారు. తాను గతంలో పలుమార్లు ఖాజాకు తన వంతు సహకరించానని కానీ ఏనాడైనా ఒక్క రూపాయి తీసుకుని వుంటే తెలిపాలని ప్రశ్నించారు. ఖాజా తమతో పాటు అసమ్మతి వర్గంలో వున్నప్పుడు రాచమల్లు పై చేసిన విమర్శలు గుర్తు లేవా అని ప్రశ్నించారు. తనపై విమర్శలు చేసే ముందు వైస్ ఛైర్మన్ ఖాజా మున్సిపల్ బకాయిలు చెల్లించి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూరీ, తలారి పుల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై శ్రీ రంగనాథుని దర్శనం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలుపూజ ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారు అశ్వ వాహనంపై భక్తు లకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమయ్య పల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ, ధర్మకర్తలు, ఉభయదారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరి

### లింగాల వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు విధిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. అలాగే పార్నపల్లి గ్రామంలో జరుగుతున్న పంట నమోదును మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి పంట నమోదును త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు.అంతకు ముందు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో కలిసి వరి పంటను పరిశీలించి ఆకుముడత పురుగు ఉన్నట్లు గుర్తించి ప్రొఫినోపోస్ 2ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకావాలని రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది పవన్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా డివిఎస్ శివరామకృష్ణ నియామకం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది డిఏ కుమార్ తనయుడు ప్రముఖ న్యాయవాది డివిఎస్ శివరామకృష్ణ నియమితులయ్యారు . ఈ సందర్భంగా ఆయన ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలకు తనదైన శైలిలో వృత్తిపరంగా న్యాయ సలహాలు అందిస్తూ సేవలందిస్తున్న ప్రముఖ న్యాయవాది శివరామకృష్ణ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు సేవలందించి నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంతో ఆనందంగా మరియు గర్వంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా న్యాయవాది కృష్ణ శ్రీ సాయి వసుధ ట్రస్ట్ కు లీగల్ అడ్వైజర్ గా పనిచేస్తూ తన వంతు సహకారాలను అందిస్తున్న నేపథ్యంలో ఆయన నియామకం పట్ల అభినందిస్తూ శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సొదరి వెంకటసుబ్బారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

## పది పారితోషికం పగటి కలేనా? -యుటిఎఫ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పరీక్షల మరియు మూల్యాంకన విధులకు సంబంధించిన పారితోషికం పగటి కలలాగా మారిపోయిందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. బుధవారం సాయంత్రం కడప జిల్లా విద్యాశాఖాధికారి షేక్ శంషుద్దీన్ కలిసి మరోమారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల విధులకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పరీక్షల నిర్వహణ కొరకు సొంత డబ్బు ఖర్చు పెట్టుకుని విధులు నిర్వహించారని అలాగే ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి మూల్యాంకన పారితోషికం కూడా చెల్లించలేదని పరీక్షలు ముగిసి ఫలితాలు వెలుబడినప్పటికీ పారితోషికం చెల్లించడంలో అలసత్వం వహించడం ఏమిటని ప్రశ్నించారు. సప్లమెంటరీ పరీక్షల పారితోషికం కూడా కలిపి వెంటనే చెల్లించాలని తెలిపారు. ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షల విధుల్లో పాల్గొన్న చీఫ్ సూపరింటెండెంట్ లు తమ సొంత డబ్బులు వేల రూపాయలు స్క్రైబర్లకు చెల్లించి పరీక్షలు సజావుగా జరిగేందుకు కృషి చేశారని అయితే డీఎస్సీ ఫలితాలు వచ్చి సర్టిఫికేట్ ల పరిశీలన పూర్తయినా ఆ విధుల్లో పనిచేసిన వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తక్కువ బడ్జెట్ ఉందంటూ కాలయాపన చేయడం సమంజసం కాదని తెలిపారు. విద్యాశాఖ సిబ్బంది నిర్లక్ష్యాన్ని నివారించి వెంటనే ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించేలాగున చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో జరగబోవు అన్నిరకాల పరీక్షల విధులను బహిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డి ఈ ఓ స్పందిస్తూ బిల్లులన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చి వారం లోపు పారితోషికం చెల్లింపులు జరిగేలాగున చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య నాయుడు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన దువ్వూరు టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు. బుధవారం కడప జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కడపలో మంత్రి లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు వెంకటసుబ్బయ్య నాయుడు తెలిపారు.

## పూర్వపు మఠాధిపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 93వ ఆరాధన మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమది ్వరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కుమార్తె శ్రీ వీరనారాయణమ్మ సంతతిలో ఐదవ తరం తొమ్మిదవ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వాములవారి 93 వ ఆరాధన మహోత్సవం పూర్వపు మఠాధిపతులు పూజ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో మూడవ కుమారుడు శ్రీ వీరంభట్లయ్య స్వామి వారు మరియు మఠం ఆస్థాన సిద్ధాంతి జనార్ధనాచార్యులు, పురోహితులు బ్రహ్మం స్వామి(బేస్తవారం)శ్రీనుస్వామి మరియు స్వామివారి శిష్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేయాలి

## జన విజ్ఞాన వేదిక డిమాండ్

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని చెన్నూరు బస్టాండ్ లో ఉన్న జిల్లా సైన్స్ కేంద్రాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, గౌరవ సలహాదారుడు పిళ్లా కుమారస్వామి రెడ్డి సందర్శించారు. జిల్లా సైన్స్ కేంద్రం చాలా అధ్వాన్న స్థితిలో ఉండడాన్ని చూసి వారు ఆందోళన చెందారు. జిల్లా సైన్స్ కేంద్రం లోపలికి ప్రవేశించే ముందర అక్కడ ఒక టాయిలెట్ ఉండడం దాని దుర్వాసన లోపలి కొడుతూ ఉండడం గమనించారు. జిల్లా సైన్స్ కేంద్రం లోపల పరిసరాలు అంతా అపరిశుభ్రంగా ఉండి ఏమాత్రం శుభ్రత లేకపోవడం వల్ల అక్కడంతా చెత్త చెదారం పేరుకుపోయి బండలన్నీ అక్కడ కుప్పగా పోయడం వల్ల అవి తేళ్లకు, పాములకు నిలయాలుగా మారి ఉన్నాయి. జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రవేశిస్తే అక్కడ అగస్త్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ జిల్లా సైన్స్ కేంద్రం భాగస్వామ్యంతో అనేక సైన్స్ పరికరాలను అక్కడ విద్యార్థుల కోసం ఉంచింది. విద్యార్థులు పోవడానికి కూడా అనుకూలమైన పరిస్థితులు లేకపోవడమే దీనికి కారణం. అనంతపురం, నెల్లూరు, విశాఖపట్నం తదితర జిల్లాలలో సైన్స్ సెంటర్లు అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగింది.ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో పాటు సెక్యూరిటీ గార్డ్ గాని లేరు. ఈ విషయమై జిల్లా సైన్సు సెంటర్ బాధ్యులు రెహమాన్ ను వివరణ కోరగా ఈ కేంద్రాన్ని పునరుద్ధరణ చేయడానికి ప్రపోజల్స్ పంపినట్లుగా తెలిపారు. దాదాపు 24 లక్షలు గ్రాంట్ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు . దీని అమలులో జాప్యం జరుగకుండా జిల్లా



కలెక్టర్ తొందరగా ఆ కేంద్రాన్ని పునరుద్ధరణ చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారు కోరారు జనవిజ్ఞాన వేదిక నాయకులు కలెక్టర్ ను కోరారు.పాలకులు తక్షణం జిల్లా సైన్స్ కేంద్రాన్ని పూర్తిగా విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో ఇప్పటినుంచే శాస్త్రీయ అభిలాషను పెంచడానికి అధికారులు, సామాజిక వేత్తలు కృషి చేయాలని వారు కోరారు.

# మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలుకు అనుమతి

## ఉల్లి ఒక క్వింటాల్ రూ.1200 ధర

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ కడప జిల్లాలో ఉల్లి పండించి ఈ క్రాఫ్ చేయించుకున్న రైతుల నుండి ప్రభుత్వం ఉల్లి ఒక క్వింటాల్ రూ.1200 ధర పై కొనుగోలు చేయటుకు మార్కుఫెడ్ కు అనుమతి ఇచ్చినట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 గురువారం నుండి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుంది. జిల్లాలో కమలాపురం, మైదుకూరు మార్కెట్ లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ జరిగినది. కావున రైతు సోదరులు తమ పంట ఇంటి దగ్గరే శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తేవలసిందిగా కోరడం అయినది. కేవలం ఈ క్రాఫ్ నమోదు చేసుకొన్న రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఉల్లి పంట పండించిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆ ప్రకటనలో కోరారు.

# బ్యాంకు మేనేజర్ ఆకస్మిక మృతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జయమ్మ కాలనీ కి చెందిన కానాల విజయ్ కుమార్ రెడ్డి(36) ఆకస్మికంగా మృతి చెందారు.. అందుకు సంబంధించి ఛాతిలో నొప్పి రావడంతో పులివెందులలోనే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళామని.. మూడు రోజులగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు.. ప్రస్తుతం విజయ్ కుమార్ రెడ్డి సత్య సాయి జిల్లా కదిరిలోని స్టేట్ బ్యాంకులో మేనేజర్ గా పనిచేస్తున్నారు. మృతునికి భార్య గౌతమీతోపాటు కుమారుడు మౌనిత్ సాయి రెడ్డి, 10 నెలల పాప ఉన్నారు.. యుక్త వయసు లోనే విజయ్ కుమార్ రెడ్డి ఆకస్మిక మరణం పొందడంతో కుటుంబీకుల తో పాటు బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు.. విజయ్ భౌతికఖాయం వద్ద పలు పార్టీలకు చెందిన నాయకులతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంఘం అమరావతి సర్కిల్ డి చంద్రమోహన్( డి ఆర్ ఎస్), రీజనల్ సెక్రటరీ టి.వేణుగోపాల్ నాయకులు, పలు బ్యాంకుల సిబ్బంది ఇతర పలువురు వచ్చి నివాళులర్పించి విజయ్ కుటుంబీకులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.. బుధవారం పులివెందులలోని నగరగట్ట స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు.

# ఎముకలు దృఢంగా మారాలంటే ఇవి గుప్పెడు తీసుకోండి

## శనగపప్పు వల్ల ఎన్నో ప్రయోజనాలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పుట్నాల పప్పు లేదంటే వేయించిన శనగపప్పు గురించి అందరికీ తెలుసు. వీటిని వేపుళ్ళు, పచ్చళ్లలో వాడతారు. వీటిని తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని పోషకాహార నిపు ణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజు వీటిని ఎలా తీసుకుంటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకు ందాం. వీటిల్లో వృక్ష సంబంధిత ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. వేగన్ డైట్ చేసేవారు వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి సరిపడా ప్రొటీన్ వస్తుంది. పుట్నాల పప్పును తీసుకోవడంవల్ల వివిధ రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందొచ్చు. వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణవ్యవస్థను ఇది చురుకుగా ఉంచుతుంది. దీనివల్ల అజీర్ణ సమస్యలన్నీ తగ్గుతాయి. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పుట్నాల పప్పు మనకు ఎంతో తోడ్పడుతుంది. ఎంత వర్షం కురుస్తున్నా రైళ్లు ఎందుకు ఆగవో తెలుసా పుట్నాల పప్పును తీసుకో వడంవల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఇతర ఆహారాన్ని ఎక్కువగా తీసుకోలేం. దీనివల్ల బరువు తగ్గుతాం. అలాగే ఈ పప్పులో ఫోలేట్, ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలున్నాయి. ంటుంది. ఇంకా ఎన్నో ప్రయోజనాలను పొందొచ్చు. వీటిని తీసుకుంటే ఎముకలు ధృఢంగా మారతాయి. ఆస్టియో పోరోసిస్ వంటి ఎము కలకు సంబంధిత సమస్యలు మనదరికి చేరవు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగరు ఉన్నవారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అంతే కాకుండా పుట్నాలపప్పును తీసుకోవడంవల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుంది. ఇంకా ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.



# నేత్రదానం పై అవగాహన ర్యాలీ



కడప టౌన్, మేజర్ న్యూస్: నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం భాగంగా పుష్పగిరి విట్రియో రెటీనా ఇన్స్టిట్యూట్, కడప, డీబీసీఎస్, కడప సహకారంతో కడపలో మహావీర్ సర్కిల్ నుండి అంబేడ్కర్ సర్కిల్ వరకు అవగాహన కల్పించే సైలెంట్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు, డిపిఎం డాక్టర్ మాధవీ లత, యూనిట్ హెడ్ సూర్యప్రకాశ్ లు జెండా ఊపి ప్రారంభించారు, ఈ ర్యాలీలో పుష్పగిరి ఐ హాస్పిటల్ జనరల్ మేనేజర్ సురేష్, సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు కంటి దానాన్ని ప్రస్తావిస్తూ, ఇది కర్ణయ అంధత్వంతో బాధపడుతున్న 2 మందికి కంటి వెలుగును ఇవ్వగలదని చెప్పారు. సూర్యప్రకాశ్ కంటి దానాల ప్రాముఖ్యతపై మాట్లాడారు ఇది ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరుపుకుంటామని తెలిపారు. డాక్టర్ మాధవీ లత,డిపిఎం లు మన దేశంలో కర్ణేయ పితక పరిస్థితి ఎవరు కంటి దానం చేయగలరో, కర్ణయ ప్రత్యామ్నాయాన్ని వివరించారు.




# మండలంలో మాంసం అమ్మేవారు తూకాలలో తేడాలు

## – కంప్యూటర్ యుగంలోనూ మామూలు కాటాలు – తనిఖీలు చేయని తూనికలు కొలతల అధికారులు

**దువ్వూరు మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో పలు గ్రామాలలో పొట్టేలు, మేకపోతుల మాంసం అమ్ముతున్న కటిక అంగడి లొ తూకాలలో తేడాలు ఉన్నాయని వినియోగదారులు వాపుతున్నారు. ఒక కిలో మాంసం కొనుగోలు చేస్తే పక్కన ఉన్న కంప్యూటర్ కాటాలలో తూకం వేస్తే850గ్రాముల నుంచి 900 గ్రాములు వస్తున్నాయని,100 గ్రాములు తేడాలున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఏ దుకాణంలో చూసిన, ఏక్కడ చూసిన కంప్యూటర్ కాటాలు ఉన్నాయని, ఒక్క మటన్ కటిక వ్యాపారస్తుల దగ్గర మాత్రమే మామూలు కాటలు ఉన్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. మటన్ అధిక రేటు ఉండటంతో, 100 గ్రాములు తక్కువ తేడాలు ఉన్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.100గ్రాములు 75 రూపాయలు నష్టం వస్తుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఇలాగనే పాత కాటాలతో తూకాలు వేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. తూనికలు కొలతల అధికారులు తనిఖీ చేయడం లేదు కనుక, వారి ఇష్టానుసారం తక్కెడలతో అమ్ముతుండగా తేడాలు వస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా




తూనికలు కొలతలు అధికారులు మాంసం అమ్ముతున్న దుకాణాలపై దృష్టి పెట్టి వారి కాటాలను పరిశీలించి, కంప్యూటర్ కాటాలను వినియోగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.